మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీ చక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

సంపుటి 10 | సంచిక 159 | కర్నూలు | ఆదివారం జూలై 06 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# భూసమీకరణ ద్వారా మరో 20వేల ఎకరాలు

**స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం**
**ఇందుకోసం 10వేల ఎకరాలు కేటాయింపు**
**నాలుగు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్**
**పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ**
**ఎంఎస్కే ప్రసాద్ క్రికెట్ అకాడమీ**
**కిమ్స్ మెడకల్ కాలేజీ సహా 16 సంస్థలకు 65 ఎకరాలు**
**చంద్రబాబు అధ్యక్షతన సిఆర్డిఎ సమావేశంలో ఆమోదం**



అమరావతి,జూలై5 (శ్రీచక్ర) : రాజధాని నిర్మాణానికి అవసరమైన ఇసుకను కృష్ణా నదిలో తవ్వుకునేలా సీఆర్‌డీఏకు అనుమతులు మంజూరు చేశారు. ప్రణాళిక ప్రకారం వచ్చే మూడేళ్లలో రాజధాని అమరావతి తొలి దశ నిర్మాణం పూర్తవుతుందని పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రాజధానిలో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆర్‌ఎఫ్‌పీగా పిలిచేందుకు ఆమోదం ఇచ్చారు. రాజధాని అమరావతిలో స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం కోసమే 10వేల ఎకరాలు అవసరమవుతుందని మంత్రి నారాయణ అన్నారు. భూ సేకరణ వల్ల రైతులు నష్టపోతారనే ఉద్దేశంతోనే భూ సమీకరణకు వెళ్తున్నట్లు- తెలిపారు. అమరావతి రెండో దశ భూ సమీకరణకు ఇప్పటికే 7 గ్రామాల పరిధిలో 20 వేల ఎకరాలు ఇచ్చేందుకు రైతులు సమ్మతించినట్లు తెలిపారు. ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన సీఆర్‌డీఏ 50వ అథారిటీ- సమావేశంలో 7 అంశాలకు ఆమోదం తెలిపినట్లు నారాయణ వెల్లడించారు. ఈ భేటీకి పురపాలక శాఖ మంత్రి నారాయణ, సీఎస్ విజయానంద్ సహా ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో మొత్తం ఏడు అంశాలకు సీఆర్డీఏ అథారిటీ- గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ- ఏర్పాటుకు మరో 2,500 ఎకరాల చొప్పున కేటాయించేందుకు సీఎం అంగీకరించారని వివరించారు. అమరావతిలో 5 స్టార్ హోటళ్లకు అనుబంధంగా 10వేల మంది సామర్థ్యంతో కన్వెన్షన్ సెంటర్ కట్టే సంస్థలకు అదనంగా 2.5 ఎకరాలు, 7,500 మంది సామర్థ్యంలో కన్వెన్షన్ సెంటర్ కట్టే సంస్థలకు మరో 2 ఎకరాలు ఇవ్వాలని నిర్ణయించారు. రాజధాని పరిధిలోని అమరావతి మండలంలో 4, తుళ్లూరు మండలంలో 3 గ్రామాల్లో అదనంగా 20, 494 ఎకరాల మేర భూ సమీకరణకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది. రాజధానిలో హైడెన్సిటీ- రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపగా.. మందడం, రాయపూడి, పిచుకలపాలెంలోని ఫైనాన్స్, స్పోర్ట్స్ సిటీల్లో దాదాపు 58 ఎకరాల్లో హైడెన్సిటీ- రెసిడెన్షియల్ జోన్, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్ ఎఫ్ పీ పిలిచేందుకు ఆమోదం తెలిపింది. ఇక, అమరావతిలో నిర్మించే ఫైవ్ స్టార్ హోటళ్ల సమీపంలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం సీఆర్డీఏ ప్రతిపాదనకు అథారిటీ- ఆమోదం తెలిపింది. మందడం, తూళ్లురు, లింగాయపాలెంలో 2.5 ఎకరాల చొప్పున నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి క్యూబీఎస్ ప్రాతిపదికనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులకు ఇసుక డ్రెడ్జింగ్ కోసం సీఆర్డీఏకు అనుమతి ఇచ్చింది. ప్రకాశం బ్యారేజి ఎగువన డీసిల్టేషన్ పక్రియ ద్వారా ఇసుక తవ్వుకునేందుకు సీఆర్డీఏ అథారిటీ- పర్మిషన్ ఇచ్చింది.

# చదువుకుంటామన్న చిన్నారులకు అండ

## నెల్లూరు జిల్లా ఘటనపై మంత్రి లోకేశ్ హామీ

అమరావతి,జూలై5(శ్రీచక్ర) : చదువంటేనే అమ్మో అని భయపడి పోతున్న కాలంలో..మాకు చదువు చెప్పించండి సారూ! అంటూ నెల్లూరులో భిక్షాటన చేసే ఇద్దరు బాలురు అధికారులను బతిమాలిన సంఘటన ఐటీ-, విద్యాశాఖ మంత్రి నారా లోకష్ దృష్టికి వెళ్లింది. దీనిపై ఆయన వెంటనే ఎక్స్ వేదికగా స్పందించారు. నెల్లూరు విఆర్ స్కూలు వద్ద పెంచలయ్య, వెంకటేశ్వర్లు అనే ఇద్దరు చిన్నారులు తమకు చదువు చెప్పించాలని కమిషనర్‌ను ప్రాధేయపడటం నన్ను కదిలించింది. ఆ చిన్నారుల విద్యాభ్యాసానికి అవసంమైన అన్ని ఏర్పాట్లు- చేయాల్సిందిగా అక్కడి అధికారులను ఆదేశించాను. పేదరికం నుంచి బయటకు తెచ్చే ఒకే ఒక్క సాధనం విద్య. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్న కసి, పట్టుదల ఉంటే ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్యాన్ని చేరుకోవచ్చు. నెల్లూరులోని



ఈ చిన్నారులు తమ కలలను సాకారం చేసుకునేందుకు అన్నివిధాల అండగా నిలుస్తాం అని పేర్కొన్నారు. అలాగే అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన వెంకటరామ శ్రీకాంత్ అనే వ్యక్తికి ఆపదలో అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.రోజు కూలీ చేసుకుంటూ బతికే శ్రీకాంత్ తీవ్ర అనారోగ్యంతో మంచం పట్టడంతో వాళ్ల కుటుంబ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. చికిత్సకు రూ.9 లక్షల వరకూ ఖర్చవుతుందని డాక్టర్లు చెప్పడంతో.. చివరి ప్రయత్నంగా తమ సమస్యను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న శ్రీకాంత్‌తో పాటు-, ఆయన తండ్రి కూడా అనారోగ్యంగా ఉన్నారని.. దయచేసి ఆదుకోవాలని ఎక్స్ వేదికగా ఓ యూజర్ చేసిన అభ్యర్థనకు చలించిపోయిన మంత్రి లోకేష్ స్పందించారు. వీలైనంత త్వరగా సాయం అందిస్తామని తెలిపారు.

# దార్శనిక ప్రణాళికలతో స్వర్ణాంధ్ర సాకారానికి గట్టి పునాదులు..

**శాఖలవారీగా వృద్ధికి అవకాశమున్న అంశాలతో జిల్లా, నియోజకవర్గ ప్రణాళికలు**
**వనరులు, బలాలు, సవాళ్ల ఆధారంగా రూపకల్పన**
**2047 నాటికి రూ. 18.23 లక్షల కోట్ల జిల్లా స్థూల ఉత్పత్తి లక్ష్యం**
**పశు సంవర్థక, ఉద్యాన, ఎంఎస్ఎంఈ, పర్యాటకంపై ప్రత్యేక దృష్టి**
**క్వాంటం వ్యాలీ అనుబంధ కార్యకలాపాలపైనా చొరవ**
**జిల్లా దార్శనిక ప్రణాళిక యూనిట్ ఛైర్మన్ సత్యకుమార్ యాదవ్**




విజయవాడ,జూలై5(శ్రీచక్ర) : ఎన్టీఆర్ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసే విధంగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు. నియోజకవర్గాల వారీగా ఉన్న వనరులను గుర్తించేలా టీంలను ఏర్పాటు- చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి కాంక్షకులుగా ఉన్న వారిని గుర్తించి.. వారి సలహాలను తీసుకుంటామన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. అగ్రికల్చరల్, ఇండస్ట్రియల్, సర్వీస్ సెక్టార్లపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. చిరు వ్యాపారులు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన చేయూతను ఇస్తామని ప్రకటించారు. ఏటా లక్ష్యాలను నిర్దేశించుకుని.. వాటిని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా తీర ప్రాంతాలను పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ ఆధారిత నియోజకవర్గాలలో వ్యవసాయం, పరిశ్రమలు నెలకొల్పడంపై శ్రద్ధ పెడుతున్నామని అన్నారు. బ్యాంకుల నుంచి సబ్సీడీ రుణాలు ఇప్పించి.. వారు ఆర్థికంగా నిలబడేలా చేస్తామని తెలిపారు. రాష్ట్రంతో పాటు-, ఇతర రాష్ట్రాల పారిశ్రామికవేత్తలు ఈ ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చేలా అనుమతులను సరళతరం చేస్తామని మంత్రి అన్నారు. మైనింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి.. అవసరమైన అనుమతులు ఇస్తామని అన్నారు. పర్యాటక ప్రదేశాల సందర్శనకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని.. అందుకే జిల్లాలో ఆయా ప్రదేశాలను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసి ప్రజలు తిలకించేలా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చేస్తామన్నారు మంత్రి. కొండపల్లి బొమ్మల ఖ్యాతిని మరింత పెంచడంతో పాటు- కళాకారులను ప్రోత్సహిస్తామని అన్నారు. అమరావతి నుంచి అనేక ప్రధాన ప్రాంతాలకు వెళ్లేలా ప్రధాన రహదారులు అనుసంధానం చేస్తామన్నారు. త్వరలోనే ఎక్స్ ప్రెస్ హైవే కూడా వస్తున్న నేపథ్యంలో పరిశ్రమల ఏర్పాటుకు చర్చలు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ప్రతీ అంశాన్ని పరిగణలోకి తీసుకునిఅభివృద్ధి చేసేలా కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గాల వారీగా చర్చించామని.. తప్పకుండా త్వరలోనే ఫలితాలను అందరూ చూస్తారని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. వికసిత్ భారత్‌లో స్వర్ణాంధ్రకు కీలకభాగస్వామ్యం లక్ష్యంగా అందుబాటు లో ఉన్న వనరులు, బలాలు, సవాళ్ల ఆధారంగా ఎన్టీఆర్ జిల్లా, నియోజకవర్గాల దార్శనిక కార్యాచరణ ప్రణాళికల ముసాయిదాలను తయారు చేశామని.. 2047 నాటికి రూ. 18.23 లక్షల కోట్ల జీడీడీపీని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, జిల్లా దార్శనిక కార్యాచరణ ప్రణాళిక యూనిట్ ఛైర్మన్ సత్యకుమార్ యాదవ్ అన్నారు. శనివారం ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన జిల్లా, నియోజకవర్గ దార్శనిక ప్రణాళికలు, స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్‌పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం జరిగింది. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాత), గద్దె రామ్మోహన్, కొలికపూడి శ్రీనివాసరావు, బోండా ఉమామహేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్, కేడీసీసీ ఛైర్మన్ నెట్టెం రఘురామ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం తదితరులు పాల్గొన్నారు.

# ఎపిలో నరకాసుర పాలన జరుగుతోంది

**రోజూ ఎక్కడో ఓ చోట వైసిపి నేతల హత్యలు**
**వల్లభనేని వంశీని పరామర్శించిన పేర్నినాని, కొడాలి నాని**

విజయవాడ,జూలై5 (శ్రీచక్ర) : టిడిపి నేతలు ప్రతి రోజూ వైఎస్ఆర్ సిపి నేతలపై హత్యలు, హత్యా యత్నాలు చేస్తున్నారని మాజీ మంత్రి పేర్నినానిఆరోపించారు. ప్రతిరోజూ ఆడపిల్లలు బలవుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎపిలో నరకాసుర పాలన జరుగుతోందని, మనుషుల రూపంలో ఉన్న సైకోల పాలన నడుస్తోందని ధ్వజమెత్తారు. రాజకీయ ముసుగులో హత్యలు చేస్తున్నారని విమర్శించారు. సిఎం చంద్రబాబు నాయుడు పాలనపై ప్రజల్లో ఏహ్యాభావం ఏర్పడిందని చెప్పారు. వైయస్ఆర్ సిపి వాళ్లకు పనులు చేయొద్దని చెబుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయని విమర్శించారు. పోలీస్ వ్యవస్థ ఎక్కడుంది అని ప్రశ్నించారు. చంద్రబాబుతో సహా టిడిపి నేతలు కార్యకర్తలను రెచ్చగొడుతున్నారని దాడులు చేయమని, భయపెట్టమని, ఊళ్లోంచి తరిమేయమని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి మాజీ సర్పంచ్ నాగమల్లేశ్వరరావు కుటుంబానికి మంచి పేరుందని, నాగమల్లేశ్వరరావు కుటుంబానికి నాలుగు దశాబ్దాల రాజకీయ చరిత్ర ఉందని తెలియజేశారు. టిడిపి నేతల దోపిడిని అడ్డుకోవడమే నాగమల్లేశ్వరరావు చేసిన నేరమా? అని వైసిపి మాజీ ఎమ్మెల్యే బాబురావు మీద దాడి చేసి కొడుతుంటే అడ్డుపడింది నాగమల్లేశ్వరరావు కాదా? అని పేర్ని నాని నిలదీశారు. కృష్ణా జిల్లా గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత వల్లభనేని వంశీ ఇటీవల జైలు నుంచి బెయిల్ పై విడుదలయ్యారు. ఈ నేపథ్యంలో, ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామంలో ఉన్న ఓ వైసీపీ నేత ఇంట్లో వంశీని మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్నినాని ఆత్మీయంగా కలిసి పరామర్శించారు. అలాగే, వంశీ ఆరోగ్యంపై ఇరువురు నేతలు అడిగి తెలుసుకున్నారు. అయితే, వల్లభనేని వంశీ, కొడాలి నాని, పేర్నినాని మధ్య కొంతసేపు పలు అంశాలపై చర్చలు జరిగాయి. వంశీతో పాటు-, అన్ని కేసుల్లో అరెస్టయిన ఆయన అనుచరులను కూడా కొడాలి నాని పరామర్శించారు. ఈ ఉదయం కోర్టు విధించిన షరతుల మేరకు గుడివాడ, గన్నవరం పోలీస్ స్టేషన్లలో కొడాలి నాని, వల్లభనేని వంశీ సంతకాలు చేశారు.



# మునగ సాగుతో రైతు ఆర్థిక బాసట

**ఉపాధి హామీలో పంట సాగుకు సహాయం**
**రెండు వరుసల్లో మునగ పంట పెంపకానికి శ్రీకారం**
**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ,జూలై5 (శ్రీచక్ర) : ప్రస్తుత పరిస్థితుల్లో మునగ సాగుతో రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని.. ఈ నేపథ్యంలో అన్నదాతలు ఉపాధి హామీ పథకం సహాయంతో మునగసాగు చేపట్టి, ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. కలెక్టర్ లక్ష్మీశ శనివారం నందిగామ మండలం, సోమవారం గ్రామంలో ఓ రైతు పొలంలో మునగ విత్తనాలు నాటి రెండు వరుసల్లో మునగ పంట పెంపకం పద్ధతికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వారి పొలం చుట్టూ రెండు వరుసల్లో ఎకరానికి 190 మొక్కలు నాటితే ఉపాధి హామీ పథకం నుంచి రెండేళ్లకుగాను పూర్తి ఉచితంగా రూ. 31 వేల ఆర్థిక సహాయం అందుతుంద న్నారు. రూ. 1,50,000 అదనపు ఆదాయం పొందొచ్చన్నారు. ఎకరంలో మునగను ప్రధాన పంటగా సాగుచేస్తే 448 మొక్కలకుగాను ఉపాధి హామీ పథకం నుంచి రెండేళ్లకు రూ. 94,275 ఆర్థిక సహాయం అందుతుందని వివరించారు.

# మోదీ ఎమోషనల్ స్పీచ్..

## ఈ కుర్చీ ప్రత్యేకత ఇదే!



న్యూఢిల్లీ: (శ్రీచక్ర) ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎమోషనల్ అయ్యారు. అక్కడి పార్లమెంట్‌కు హాజరైన మోదీ.. ఇరు దేశాల మధ్య అనుబంధం గురించి మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. ట్రినిడాడ్ అండ్ టొబాగోతో భారత్‌కు ఉన్న అనుబంధం, చారిత్రాత్మక సంబంధాల గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రసంగం మధ్యలో స్పీకర్ చెయిర్ గురించి ప్రస్తావించారు మోదీ. దీన్ని చెక్కతో చేసిన సాధారణ కుర్చీలా చూడొద్దని.. ఇది భారత్-ట్రినిడాడ్ అండ్ టొబాగో మధ్య ఉన్న స్నేహం, నమ్మకం, దృఢమైన ప్రజాస్వామ్య బంధానికి నిదర్శనమని తెలిపారు. ప్రధాని ప్రస్తావనతో అసలు ఈ కుర్చీకి ఉన్న చరిత్ర ఏంటో కనుక్కునేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారు. మరి.. చెయిర్ హిస్టరీ ఏంటో ఇప్పుడు చూద్దాం..ఏళ్ల పాటు బ్రిటీష్ పాలనలో ఉన్న ట్రినిడాడ్‌అండ్ టొబాగోకు 1962 లో విముక్తి లభించింది. దీంతో ఈ దేశానికి 1968లో ఓ ప్రత్యేక బహుమతిని పంపించింది భారత ప్రభుత్వం.ఇందిరా గాంధీ.. పార్లమెంట్‌లస్పీకర్ కూర్చునేందుకు ఓ ప్రత్యేక కుర్చీని తయారు చేయించి ట్రినిడాడ్ అండ్ టొబాగోకు గిఫ్ట్‌గా పంపించారు.

# సంపాదకీయం

## మూడుకి త్వరలోనే జెట్ ఇంజన్ లా ఆర్థిక వ్యవస్థ ఎస్ అండ్ పి

ప్రపంచవ్యాప్తంగా యుద్ధ మేఘాలు కమ్ముకున్నా, ప్రతికూల పరిస్థితులు ఎదురైనా భారత్ మాత్రం జీడీపీలో దూసుకెళ్తోంది. అగ్రదేశాల జీడీపీ ఎలా ఉన్నా భారత ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోందని ప్రపంచ సంస్థలే చెబుతున్నాయి. ఇటీవలే జపాన్ ను అధిగమించి ప్రపంచంలోనే నాలుగవ ఆర్థిక వ్యవస్థగా ఇండియా అవతరించింది. 2030 నాటికి జర్మనీని సైతం అధిగమించి మూడో అతిపెద్ద ఎకానమీ దేశంగా భారత్ నిలుస్తుందని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ అన్నారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా 77వ ఫౌండేషన్ డే వేడుకల్లో ఆయన ప్రసంగించారు. గత 11 ఏళ్లలో మన దేశ జీడీపీ డబుల్ అయ్యిందని చెప్పారు. 2014లో దేశ జీడీపీ 2.1 ట్రిలియన్ డాలర్లుగా ఉంటే 2025లో అది 4.3ట్రిలియన్ డాలర్లకు చేరుకుందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతికూల పరిస్థితులు నెలకొన్నప్పటికీ.. మోడీ చేపట్టిన సంస్కరణల వల్లే ఇది సాధ్యమైందన్నారు. పేదల అభ్యున్నతి కోసం మోడీ ఎన్నో పథకాలు తీసుకొచ్చినట్లు తెలిపారు.మోడీ స్కీమ్ లతో 27 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని హర్దీప్ సింగ్ పూరీ అన్నారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన కింద 4 కోట్ల మందికి ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. అదేవిధంగా 15.4 కోట్ల మందికి నల్లా కనెక్షన్ల ద్వారా తాగు నీరు అందిస్తున్నామని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ స్కీమ్ తో 70కోట్ల మందికి రూ.5లక్షల బీమా అందిస్తున్నామన్నారు. ఇవన్నీ దేశాభివృద్ధికి మోడీ ప్రభుత్వ నిబద్ధతకు అద్దం పడుతున్నాయని చెప్పారు.అంతేకాకుండా విదేశీ పెట్టుబడులను సాధించడంలో భారత్ సక్సెస్ అయ్యిందని పూరీ అన్నారు. ఇది గత దశాబ్దంతో పోలిస్తే 143శాతం పెరిగిందన్నారు. వార్షిక ఆదాయపు పన్ను రిటర్న్‌లు 2013–14 ఆర్థిక సంవత్సరంలో 3.6 కోట్లుగా ఉంటే.. 2024–25 ఆర్థిక ఏడాదిలో 8.5 కోట్లకు పెరిగాయని తెలిపారు. భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని ఏఐ సాంకేతికతను వాడుకుంటూ చార్టెడ్ అకౌంటెంట్స్ ముందుకు సాగాలని సూచించారు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక ప్రపంచంలో అగ్రస్థానంలో నిలవాలంటే ఇది చాలా అవసరమని హర్దీప్ సింగ్ పూరీ నొక్కి చెప్పారు. 2030 నాటికి భారత్ మరింత బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదగనుంది. ఎస్ అండ్ పీ గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ ఈ విషయాన్ని తెలిపింది. 2030 నాటికి 7.3 లక్షల కోట్ల డాలర్ల జీడీపీతో ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగనుందని తెలిపింది. జపాన్‌ను వెనక్కి నెట్టి ఆసియాలో అదిపెద్ద రెండో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుందని హెచ్ఎస్‌బీసీ గ్లోబల్ ఇండియా మ్యానుఫ్యాక్చరింగ్ తన తాజా పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ తన నివేదికలో తెలిపింది. ఇదిలా ఉంటే 2021, 2022లో వేగవంతమైన ఆర్థిక వృద్ధి తర్వాత, భారత ఆర్థిక వ్యవస్థ 2023 ఆర్థిక సంవత్సరంలో బలమైన వృద్ధిని చూపుతూనే ఉంది.హెచ్ఎస్‌బీసీ గ్లోబల్ ఇండియా మ్యానుఫ్యాక్చరింగ్ అంచనా ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ 6.2 నుంచి 6,3 శాతం పెరగనుందని చెబుతోంది. దీంతో భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది. ఆసియాలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో 7.8 శాతంగా ఉంది. ఈ లెక్కన ఆర్థిక వ్యవస్థ ఇలాగే వృద్ధిలో కొనసాగితే.. భారత్ రెండో స్థానంలోకి రావడం ఖాయంగా తెలుస్తోంది. దేశీయంగా డిమాండ్‌లో బలమైన వృద్ధి కనిపిస్తుండడం సానుకూల అంశమని ఎస్ అండ్ పీ చెబుతోంది.ఇదిలా ఉంటే ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగల దేశంగా అమెరికా అగ్ర స్థానంలో ఉన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత చైనా రెండో స్థానంలో ఉండగా, మూడో స్థానంలో జపాన్ ఉంది. అయితే ప్రస్తుతం భారత్‌లో కనిపిస్తున్న వృద్ధి ఇలాగే కొనసాగితే 2030 నాటికి భారతదేశ జీడీపీ జర్మనీని అధిగమిస్తుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక 2039 నాటికి భారత్‌లో 110 కోట్ల మంది భారతీయులకు ఇంటర్‌నెట్ లభించనుందని, 5జీ నెట్‌వర్క్ అందుబాటులోకి రాకవడంతో దేశంలో ఇ–కామర్స్ గణనీయంగా 4జీ నుంచి 5జీ సాంకేతికతకు మారడంతో ఇ–కామర్స్ గణనీయంగా వృద్ధి చెందనుంది.. ఈ ఏడాది వృద్ధికి... బలమైన దేశీయ గిరాకీ, తయారీ, సేవల రంగాల నుంచి మద్దతు లభిస్తుందని పేర్కొంది. చైనాలో ప్రభుత్వ మౌలిక సదుపాయాల పెట్టుబడులు, ప్రైవేట్ పెట్టుబడుల కొరతను పాక్షికంగా భర్తీ చేస్తున్నాయని వివరించింది. అయితే స్థిరాస్తి రంగంలోని సవాళ్ల వల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థలో ఎదురు గాలులు వీస్తున్నాయని ఐరాస నివేదిక స్పష్టం చేసింది. భారత్‌లో మాత్రం ప్రభుత్వ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు,బహుళజాతి కంపెనీల పెట్టుబడుల్లో గణనీయంగా వృద్ధి నమోదైందని గుర్తుచేసింది. ఆర్థిక కార్యకలాపాల తీరును తెలియజేసే..మాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్–ఖఓఎ2023 మూడో త్రైమాసికంలో ఒక్క భారత్ మినహా ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలన్నింటిలో క్షీణించిందని వెల్లడించింది. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల కంటే అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే పెట్టుబడులు బలంగా ఉన్నాయని పేర్కొంది. భారత్‌లో 2023లో పెట్టుబడుల సెంటిమెంట్.బలంగానే ఉందని తెలిపింది. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు తమ సరఫరా గొలుసులను మారుస్తుండడంవల్ల అనేక దేశాలు భారత్‌ను ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా చూస్తున్నాయని ఐరాస నివేదిక విశదీకరించింది. ఇది భారత్‌కు కలిసొస్తోందని విశ్లేషించింది. 2023లో ప్రకృతి విపత్తులు దక్షిణాసియా ప్రాంతాన్ని ప్రభావితం చేశాయన్న ఐరాస నివేదిక జులై, ఆగస్టులో భారత్, నేపాల్., బంగ్లాదేశ్‌లో చాలాప్రాంతాలు అనావృష్టిని ఎదుర్కొన్నాయని తెలిపింది. భారత్‌లో ఆగస్టు నెలలో గత నాలుగు దశాబ్దాల్లోనే అత్యంత తక్కువ వర్షపాతం నమోదైందని, ఈ కారణంగా ప్రధాన పంటల ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం పడిందని గుర్తుచేసింది. ఈ పరిణామాలు వృద్ధిరేటుపై కొంత ప్రభావం చూపాయని తెలిపింది.

# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

**పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకు పక్కా ప్రణాళికలు**
**మార్గదర్శి – బంగారు కుటుంబాల ఎంపిక వేగవంతం**
**2029 నాటికి 100% అర్హులందరికీ ఇళ్ళులు**
**పీ4 తొలి సమావేశంలో రాష్ట్ర మంత్రి టీ.జీ. భరత్**



కర్నూలు, జూలై 5 (శ్రీచక్ర): పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో పక్కా ప్రణాళికలతో ముందుకెళ్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం నగరపాలక కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గానికి సంబంధించి స్వర్ణాంధ్ర–పీ4 (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్స్, పార్టనర్షిప్) తొలి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. స్వర్ణాంధ్ర విజన్ -2047 కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, మార్గదర్శి – బంగారు కుటుంబాల ఎంపిక అర్హతలు పక్కాగా పరిశీలించి లబ్దిదారులను ఎంపిక చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 2029 నాటికి నియోజకవర్గంలో 100% అర్హులందరికీ ఇళ్ళులు తప్పనిసరిగా ఉండాలని, అందుకనుగుణంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. మున్సిపల్ పాఠశాలల స్థితిగతులను పరిశీలించి, అవసరమైన ఆధునికీకరణ పనులను చేపట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పార్కుల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని, పాతబస్తీలో విచ్చలవిడిగా ఉన్న కరెంట్ తీగల సమస్యను పరిష్కరించాలని సూచించారు. ప్రధాన రహదారుల వెంట గోడలను శుభ్రపరిచి పెయింటింగ్ వెయ్యాలని, మొక్కలు నాటడం మరింత వేగవంతం చేయాలన్నారు. పార్కింగ్, వెండింగ్ జోన్ల ఏర్పాటు, పున్నమి రెస్టారెంట్ వెనుక ఖాళీ స్థలంలో వెండింగ్ జోన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణకు రహదారులపై ఆక్రమణలు తొలగించాలని, టిడ్కో గృహాల అభివృద్ధికి శ్రద్ధ చూపాలని సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ విజనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వం రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. తొలి సమావేశంలో పీ4 అమలు, ప్రధాన సమస్యల పరిష్కారం, అనేక అంశాలపై చర్చించామని వెల్లడించారు. భవిష్యత్తులో పేదరికం లేని సమాజాన్ని నిర్మించి తీరుతామని స్పష్టం చేశారు. అదేవిధంగా తాను ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ 6 హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఆగస్టు 15 నాటికి 15లక్షల బంగారు కుటుంబాలు, లక్ష మంది మార్గదర్శులను గుర్తించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పీ4 ద్వారా సంక్షేమ పథకాల కోత ఉండదని, ఇది సంక్షేమానికి అదనమని సీఎం స్పష్టం చేశారు. బంగారు కుటుంబాలకు సరైన సమయంలో సహకారం, నిరంతర గైడెన్స్ ఇవ్వడం వంటివి మార్గదర్శులు బాధ్యత తీసుకుంటారన్నారు .కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, తహశీల్దార్ రవికుమార్, మేనేజర్ యన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ లీల ప్రసాద్, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, సిఎంఎం భాస్కర్ రెడ్డి, సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు

# రాగమయమైన భారతీయ సంస్కృతిని పాశ్చాత్య సంస్కృతి రోగమయం చేసినది

**గోపూజతో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు**
**తితిదే డాక్టర్ మల్లు వేంకటరెడ్డి**









జూపాడుబంగ్లా, జూలై (శ్రీచక్ర): ప్రపంచానికి ఆదర్శాన్ని అందించిన భారతీయ సంస్కృతి ఈనాడు పాశ్చాత్య పోకడల వలన దేశంలో అనేక అనర్థాలు జరుగుతున్నాయని, రాగమయమైన భారతీయ సంస్కృతిని పాశ్చాత్య సంస్కృతి రోగమయం చేసినదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జూపాడుబంగ్లా మండలం, తరిగొబుల గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా మూడు రోజులపాటు ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్, శ్రీనివాస రామానుజ దాసు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. శ్రీమద్రామాయణం, మహా భారతం, భగవద్గీతలపై వారు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను మంత్రముగ్దులను చేశాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీశ్రీశ్రీ గురుసిద్ద నాగసాయి బ్రహ్మవిద్యా ఆశ్రమం పీఠాధిపతులు శ్రీశ్రీ రామానంద స్వామిజీ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు గ్రామగ్రామాలలో నిర్వహించాలని అభిలశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు ఆంజనమ్మ, అర్చకులు రామచంద్రయ్యస్వామి, గ్రామ పెద్దలు మందడి నారాయణరెడ్డి, మద్దికుంట నాగర్జునరెడ్డి, కొత్త నాగేశ్వరావు, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ.శివశంకర రెడ్డి, పి. రామచంద్రుడు, స్థానిక భజన మండలి సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్టు మోసం పై వచ్చే కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఇటువంటి కాల్స్ కు ప్రజలు ఎవ్వరూ స్పందించ వద్దు**
**వచ్చే కాల్స్ ను బ్లాక్ చేసి, సమాచారాన్ని స్థానిక పోలీసు స్టేషనుకు అందించాలి**
**మీ బ్యాంకు ఖాతా, పాస్పోర్టు, ఆధార్ కార్డు, మొబైల్స్ కు వచ్చే ఒ.టి.పి.లను ఎవ్వరికీ చెప్పవద్దు**
**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

కర్నూలు, జూలై 5 (శ్రీచక్ర): డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్ళు వాట్సప్ / స్కైప్ ల ద్వారా వీడియో కాల్స్ చేసి మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి వారిపట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని శనివారం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు. ఈ మోసాల్లో మోసగాళ్లు పోలీసు అధికారుల పేరుతో కాల్ చేస్తూ, మీ పేరు మీద నేరం జరిగిందని, లేదా అంతర్జాతీయ ఛీటింగ్, డ్రగ్స్, మనీ లాండరింగ్ కేసులు నమోదయ్యాయని, బెదిరింపులకు పాల్పడుతూ వారు వీడియో కాల్ ద్వారా పోలీస్ యూనిఫాం ధరించి మాట్లాడతారన్నారు. ఫేక్ బ్యాడ్జ్‌లు చూపిస్తారు, నకిలీ ఐడిలు చూపిస్తూ నమ్మకం కలిగించే ప్రయత్నం చేస్తారన్నారు. మోసగాళ్లు ప్రజలను మోసం చేసే తీరు / విధానం. ఫోన్ లేదా వీడియో కాల్ చేస్తారు. సీబీఐ ", ఈడి ", "సైబర్ క్రైమ్ డివిజన్", "నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో", లేదా "ఇంటర్‌పోల్" వంటి కేంద్ర సంస్థల పేర్లు ఉపయోగిస్తారు. ఒక పార్సెల్ /మొబైల్ నంబర్ / బ్యాంకు అకౌంట్ మీ పేరిట ఉందని చెబుతారు ? అందులో నేరపూరిత కార్యకలాపాలు జరిగాయని చెబుతారు. వీడియో కాల్‌లో పోలీసు వేషధారణతో కనిపిస్తూ నకిలీ అరెస్ట్ వారెంట్ చూపిస్తారు. డిజిటల్ అరెస్ట్" లో మీరు ఈ వీడియో కాల్‌ను డిస్కనెక్ట్ చేయకుండా ఉండాలని, లేకపోతే అరెస్ట్ చేస్తామంటారు.డబ్బు చెల్లించమని బెదిరిస్తారు.మీ ఖాతాల్లో ఉన్న మొత్తం ఆన్‌లైన్‌లో ట్రాన్స్‌ఫర్ చేయాలని గట్టిగా ఒత్తిడి చేస్తారు.జిల్లా ప్రజలకు పోలీసుల సూచనలు: వాస్తవికంగాపోలీసు శాఖలు లేదా కేంద్ర ఏజెన్సీలువీడియో కాల్‌లో అరెస్టు లేదా విచారణ చేయవు. ఎప్పుడూ దయచేసి వెరిఫై చేయని నంబర్ల నుండి వచ్చిన కాల్‌లకువ్యక్తిగత వివరాలు (ఆధార్ , పాన్ , ఓటీపీ , బ్యాంక్ డీటెయిల్స్) చెప్పవద్దు. అనుమానం కలిగిన వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేయండి లేదా డబల్యూడబల్యూడబల్యూ .సైబర్క్రైమ్.గోవ్ .ఇన్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయండి.ఈ రకమైన మోసాల గురించి మీ కుటుంబ సభ్యులకు, మిత్రులకు తెలియజేయండి ? ముఖ్యంగా వృద్ధులకు మరియు ఇంటి గృహిణులకు అవగాహన కలిగించండి.ముఖ్య హెచ్చరిక:మీరు ఎటువంటి నేరంలో పాలుపంచుకోకపోయినా, మీరు అమాయకుడైనా, ఈ మోసగాళ్ల బెదిరింపులకు భయపడి డబ్బులు పంపితే, మీరు మోసపోతారు. ఒక్కసారి డబ్బులు పంపిన తర్వాత వాటిని తిరిగి పొందడం చాలా కష్టమవుతుంది. ముఖ్య సమాచారం:సైబర్ మోసాల నివేదిక కోసం హెల్ప్‌లైన్ నంబర్: 1930, ఫిర్యాదు కోసం వెబ్‌సైట్:డబల్యూడబల్యూ డబల్యూ .సైబర్క్రైమ్ .గోవ్ .ఇన్. ఈ ఆధునిక కాలంలో టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందుతుందో మోసగాళ్లు కూడా ఆ టెక్నాలజీని వినియోగించుకుంటున్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, డిజిటల్ మోసాల బారిన పడకుండా, పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని, ఈ తరహా నేరాల్లో ఎవరైనా నగదును పోగొట్టు కొన్నట్లయితే 1930 కు లేదా నేషనల్ సైబరు క్రైం పోర్టల్లో ఎచ్టీటీపీఎస్ ://సైబర్క్రైమ్ .గోవ్ .ఇన్ / కు ఫిర్యాదు చేయాలని జిల్లా ప్రజలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కోరారు.



# ప్రాణాంతక వ్యాధులు కలగజేసే దోమ కాటుకు గురి కాకుండా ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

## దోమతెరలు పంపిణీ చేసిన సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శర్మ

కర్నూలు, జూలై 5 (శ్రీచక్ర): ప్రాణాంతక వ్యాధులను కలుగజేసే దోమకాటుకు గురికాకుండా ప్రతి ఒక్కరు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. శనివారం కర్నూల్ నగరంలోని గాయత్రి ఎస్టేట్లో ఉన్న శ్రీ గురుదత్త పాలి క్లినిక్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దోమకాటుకు గురికాకుండా పేదలకు దోమతెరలను, మస్కిటో కాయిల్స్ ను ఆయన పంపిణీ చేశారు .ఈ సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో దోమల ఉధృతి అధికంగా ఉంటుందని చెప్పారు. మురికి నీరు, మంచినీటి లో ఉండే దోమల వల్ల వివిధ రకాల వ్యాధులు వస్తాయని తెలియజేశారు. ముఖ్యంగా దోమ కాటు వల్ల జపనీస్ ఎన్ కపలైటిస్, ఎల్లో ఫీవర్, జికా వైరస్, బోదకాలు వంటి వ్యాధులు వస్తాయని తెలిపారు. ముఖ్యంగా బకెట్లలో, గచ్చుల్లో ,టైర్లలో ,పూల కుండీలలో ,చెరువుల్లో నిలిచిన నీటిలో ఉన్న దోమల వల్ల డెంగ్యూ లాంటి ప్రాణాంతక వ్యాధి వస్తుందని చెప్పారు. డెంగ్యూ వ్యాధిలో జలుబు, దగ్గు, ఒళ్ళు నొప్పులు తో పాటు రక్తంలో ప్లేట్లెట్స్ తగ్గి వ్యాధి తీవ్రత అధికమైతే కోమా లోకి పోయి చనిపోయే అవకాశం ఉందని ఆయన వివరించారు .ఈ వ్యాధి వల్ల ప్రభుత్వానికి కూడా కోట్లాది రూపాయల నష్టం కలుగుతుందని తెలియజేశారు. ఈ వ్యాధికి గురైన వారిలో పేదలు ఉంటే వారు ఆ చికిత్స కయ్యే ఖర్చులు భరించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ వ్యాధి లో పసిరికలు కూడా వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు .ఇక మురికి నీటిలో నివసించే దోమల వల్ల పాల్స్ ఫారం మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఈ వ్యాధి మెదడుకు పాకి మనిషి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని చెప్పారు.. చూడడానికి దోమ చిన్న కీటకమైనప్పటికీ దాని కాటుకు గురైతే ఎంతటి వారైనా ప్రాణాంతక వ్యాధులకు గురి అయ్యే అవకాశం ఉందని చెప్పారు. ప్రపంచాన్ని జయించిన అలెగ్జాండర్ కూడా చివరకు భారతదేశానికి వచ్చాక దోమకాటుతో మృతి చెందిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. దోమ కాటుకు గురికాకుండా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మురికివాడలో ఉండే చిన్న పిల్లలు, వృద్దులు, దోమకాటుకు గురి కాకుండా దోమతెరలు వినియోగించడంతో పాటు శరీరం అంతా బట్టలు కప్పుకునేలా జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో దోమలు వస్తాయని ఈ ఈ సమయంలో మస్కిటో కాయిల్స్ వెలిగించి దాని నుండి వచ్చే పొగ వల్ల దోమలు చనిపోయిన తర్వాత నిద్రించాలని తెలియజేశారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటి కాలుష్యం అధికంగా జరుగుతుందని, కలుషిత నీరు తాగడం వల్ల టైఫాయిడ్ ,గ్యాస్ట్రో ఎంట రైటీస్, కలరా, వైరల్ హెపటైటిస్ వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయని వివరించారు. వర్షాకాలంలో దోమకాటుకు గురి కాకూడదని ఉద్దేశంతోనే పేదలకు తన వంతుగా దోమతెరలు మస్కిటో కాయిల్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు.

### ఎన్డీఏ కూటమి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు-ఎన్డీఏ కూటమిలో భాగంగా జిల్లాలో బిజెపి పార్టీకి రావాల్సిన పదవులన్నీ కూడా మా బిజెపి కార్యకర్తలకు ఇవ్వాలని ఆదేశం,



ఎమ్మిగనూరు, జూలై ,5( శ్రీచక్ర): –టిడిపి కర్నూల్ జిల్లా అధ్యక్షులు తిక్కరెడ్డిని ఎమ్మిగనూరు లోని ఆయన నివాసంలో బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులు రామకృష్ణ కలిసికర్నూలు జిల్లాలోని పాణ్యం మరియుకర్నూల్,కోడుమూరు,ఎమ్మిగనూరు, ఆదోని,మంత్రాలయం,ఆలూరు,పత్తికొండ 8 నియోజకవర్గాలకు సంబంధించి నకో–ఆపరేటివ్ సొసైటీ ల చైర్మన్ లను మరియు మెంబర్స్ ను మరియుదేవాలయ ఎండోమెంట్ చైర్మన్ లను మరియు మెంబర్స్ ను డీలర్లను,ఫీల్డ్ అసిస్టెంట్స్,వెలుగు బుక్ కీపర్స్,స్కూల్స్ లో మధ్యాహ్నం భోజనం వంట వండుటకు ఏజెన్సీలు ఇవన్నీ కూడా జిల్లా మొత్తం మీద బిజెపి కార్యకర్తలకు కేటాయించాలని టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కరెడ్డికి లెటర్ ద్వారా ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.ఆయన కూడా సానుకూలంగా స్పందిస్తూ మీరు ఇచ్చిన ఈ లెటర్ ద్వారా వినతి పత్రాన్ని మా యొక్క పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని వారికి హామీ ఇవ్వడం జరిగినది. మీ బీజేపీ కార్యకర్తలకు కావాల్సిన కొన్ని పదవులన్నీ త్వరలోనే అమలు చేస్తామని హామీ ఇచ్చారు.



## గూడెం కొట్టాల వాసులకు పట్టాలు ఇస్తాం

### జాయింట్ కలెక్టర్‌తో కలిసి గూడెం కొట్టాలను సందర్శించిన మంత్రి టి.జి భరత్





కర్నూలు, జూలై 5 (శ్రీచక్ర): కర్నూలు నగరంలోని అశోక్ నగర్ పంప్ హౌస్ ఎదురుగా ఉన్న గూడెం కొట్టాలను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ సందర్శించారు. శనివారం గూడెం కొట్టాల ప్రజలతో మాట్లాడి పట్టాలు ఇచ్చే విషయంపై చర్చించారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సమయంలో ఇక్కడ పర్యటించిన సమయంలో గూడెం కొట్టాల ప్రజలకు నివాసం ఉంటున్న చోటే పట్టాలు కావాలని అడిగారన్నారు. వెంటనే స్పందించిన నారా లోకేష్ తమ ప్రభుత్వం ఏర్పడ్డాక వీరికి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో వీరికి పట్టాలు ఇచ్చే విషయంపై రెవెన్యూ శాఖ అధికారులతో చర్చించినట్లు మంత్రి టి.జి భరత్ చెప్పారు. మొత్తం 155 మందికి త్వరలోనే పట్టాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా వీరు కోరుకుంటున్న పట్టాలను తమ ప్రభుత్వం ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఐదేళ్లలో ఇల్లులేని వారు ఉండకూడదనే లక్ష్యంతో తాము పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు నుండి కోసిగి వెళ్లే ప్రధాన రహదారికి నూతన రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలి,

### ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం వల్ల పూర్తిగా దెబ్బతిన్న ఎమ్మిగనూరు - కోసిగి ప్రధాన రహదారి,




ఎమ్మిగనూర్ ,జులై, 5 (శ్రీ చక్ర):-ఎమ్మిగనూరు నుండి కోసిగి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలు మయంతో అధ్వానంగా తయారైందని, తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు కోసిగి ప్రధాన రహదారికి నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని ఎమ్మిగనూరు - కోసిగి రహదారిలోని పెద్ద గొల్లదొడ్డి గ్రామస్తులతో, వాహనదారులతో కలిసి గుంతలమయంగా ఉన్న రోడ్డులో వరి నాట్లు వేసి నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న మాట్లాడుతూ ఎమ్మిగనూరు నుండి కోసిగి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గ?ళి5:15 ఖఓ, 7/5/2025ఠి +91 97038 60909: కూడా రెండు గంటల సమయం పడుతుంది అంటే రోడ్డు ఎంత దెబ్బతిని ఉంటుందని అధికారులు ,ప్రజా ప్రతినిధులు ఆలోచించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఇప్పటికైనా రాజకీయ నాయకులు ఉన్నతాధికారులు కోసిగి ప్రధాన రోడ్డును దృష్టిలో ఉంచుకొని వెంటనే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ నాయకులు బాలరాజు,బాబు ,ఏఐకెఎంఎస్ నాయకులు ఆంజనేయులు, ప్రసాద్,నరసన్న,రామంజి, బుడ్డన్న,మరియు గ్రామస్తులు, వాహనదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధే నా ప్రాధాన్యత

### పరిశ్రమలు వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్





కర్నూలు, జూలై 5 (శ్రీచక్ర): కర్నూలు మెడికల్ కాలేజీ ప్రాంగణంలో వైరల్ రీసెర్చ్ డయాగ్నొస్టిక్ ల్యాబ్ భూమి పూజ కార్యక్రమంలో పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి. భరత్ పాల్గొన్నారు. భూమి పూజ సందర్భంగా కర్నూలు జనరల్ ఆస్పత్రి అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నాం అని మంత్రి పేర్కొన్నారు. శనివారం ఉదయం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ సముదాయంలో వైరాలజీ (వి.ఆర్.డి.ఎల్) లేబరేటరీ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి మరియు మెడికల్ కాలేజీ అత్యంత ప్రాముఖ్యం గలవి. ఇక్కడ నుండి ఎంతోమంది ప్రముఖ డాక్టర్లు ప్రాముఖ్యత చెందారని తెలిపారు. ఈ ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి పరిచే చర్యలు తీసుకుంటున్నామని, కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు , వైద్య సదుపాయం కల్పించే చర్యలు చేపడుతున్నామని అందులో భాగంగా వైరాలజీ ల్యాబ్ నిర్మాణానికి అనుమతులు తెప్పించుకున్నామని తెలిపారు. వైరాలజీ ల్యాబ్ అత్యంత సున్నితమైన వైద్య పరీక్షలు నిర్వహించే కేంద్రం.దానికి గాను భవనాన్ని ఆంధ్రప్రదేశ్ మెడికల్‌ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా క్రొత్తగా నిర్మించతలపెట్టి ప్రత్యేకమగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో నిర్మాణాన్ని చేపడుతున్నామని ఇది మూడు నెలలు లో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి ఎప్పటికప్పుడు ఈ ఆసుపత్రి అవసరాలు తెలియజేస్తూ ఉన్నామని గత ప్రభుత్వం మొదలుపెట్టి నిధులు కేటాయించక ఆగిపోయిన ఓపి బ్లాక్ నిర్మాణానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ మధ్యనే120 స్లైస్ సిటి స్కానింగ్ ప్రారంభించామని తెలిపారు. పి పి పి పద్ధతిలో సేవలందిస్తున్న స్కానింగ్ విభాగానికి నెలకు దాదాపు 30 లక్షల రూపాయలు చెల్లించడం జరుగుతుందని ,ఆ కార్యక్రమాన్ని ఆపివేసి సొంతంగా స్కానింగ్ ఏర్పాటు చేసుకునే చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలియజేశారు. ఈ సందర్భంగా వి.ఆర్.డి.ఎల్ అధికారిని డాక్టర్ రేణుక మాట్లాడుతూ ఈ లేబరేటరీలో ఫ్లూ , డెంగ్యూ , మలేరియా, కోవిడ్ వంటి అన్ని ప్రమాదకర వ్యాధుల పరీక్షలు నిర్వహిస్తామని ఇందుకుగాను భవనం ప్రత్యేకంగా ఉండాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వ నిధులు 60లక్షల రూపాయలు వినియోగించి మూడు నెలల్లో పూర్తిచేసే చర్యలు చేపడుతున్నామని, ఈ పనులు జరగటానికి సహకరించిన మంత్రి, ప్రిన్సిపల్, జిజిహెచ్ సూపరిండెంట్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి. శ్రీహరి రావు, ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ, జి జి హెచ్ సూపర్ఇండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు వైరాలజీ డిపార్ట్మెంట్ డాక్టర్ రేణుక మరియు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# డాక్టర్ ల సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ ల సమస్య తీర్చిన ప్రభుత్వం

### పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్





కర్నూల్ జూలై 5 (శ్రీచక్ర): జిల్లాలోని డాక్టర్ల సర్టిఫికెట్ రెన్యువల్, రీ-రిజిస్ట్రేషన్ మరియు ఇతర సేవల కొరకు జిల్లాలోనే రిజిస్ట్రేషన్ యూనిట్ ఏర్పాటు చేసి డాక్టర్ ల రిజిస్ట్రేషన్ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తీర్చిందని పేర్కొన్నారు. శనివారం ఉదయం కర్నూలు మెడికల్ కాలేజ్ కాంప్లెక్స్ లో రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన డాక్టర్ సర్టిఫికెట్ల రిజిస్ట్రేషన్ యూనిట్ ను పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. రాష్ట్ర మఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు మరియు మంత్రి లోకేష్ గారు ఎల్లప్పుడు ప్రజలకు మంచి చేయాలి అని నూతనగా ఆలోచించే స్వభావం కలవారు.దానిలో భాగంగా ప్రజలకు 500 సర్వీసులతో వాట్సఅప్ గవర్నెన్స్ ను అభివృద్ధి చేశారు. అదేవిధంగా మన రాష్ట్రంలో ఉన్న డాక్టర్లు వారి సర్టిఫికేట్ ల రిజిస్ట్రేషన్ లు,రీ- రిజిస్ట్రేషన్ లు మరియు ఇతర సేవలను ఎక్కడికక్కడ జిల్లా లో చేయించే ఏర్పాట్లు చేసినారు. గతంలో రిజిస్ట్రేషన్ల కొరకు విజయవాడకు వెళ్ళవలసి వచ్చేది, విజయవాడ కు వెల్లడము,ఏదైనా సర్టిఫికెట్ తక్కువ అయితే తిరిగి వెనక్కి రావడం చాలా శ్రమతో మరియు ఖర్చు తో కూడుకున్న వ్యవహారం, డాక్టర్ తమ విలువైన సమయం వెచ్చించడం 60 సంవత్సరాలు పై బడ్డ డాక్టర్లకు ఇంకా కష్టంగా ఉంటుంది.ఆ కష్టాల నుండి డాక్టర్లను విముక్తి చేశారు. ఇప్పుడు జిల్లా కేంద్రంలోనే రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించారు. అందుకు మెడికల్ కౌన్సిల్ చైర్మన్ మరియు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్నారు. ఇటువంటి సేవలను డెంటల్ డాక్టర్లకు కూడా వర్తింప చేసే చర్యలు చేపట్టాలని చైర్మన్ ను మంత్రి కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి రావు (ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ )మాట్లాడుతూ జిల్లా స్థాయిలోనే రీ-రిజిస్ట్రేషన్ మరియు రెన్యువల్ చేయించే సేవలను తీసుకుని వచ్చామని , ప్రతి శనివారం, ఆదివారం ఈ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. గతంలో 40 వేల నుండి 50 వేల వరకు ఉండే రీ-రిజిస్ట్రేషన్ ను ఇప్పుడు 75 సంవత్సరాలు పైన ఉన్న వారికి 6 వేల రూపాయలకు, 75 సంవత్సరాలు లోపల ఉన్నవారికి 8 వేల రూపాయలకు రిజిస్ట్రేషన్ చేయబడుతుందని తెలియజేశారు. ఐదు సంవత్సరాల కాలం కంటే మూడు నెలల ముందు గా కూడా రెన్యువల్ చేసుకోవచ్చని, బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తి చేసిన వారు ఆన్లైన్ లోనే రెన్యువల్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ...చాలామంది డాక్టర్లు రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయించుకొనకుండా ప్రాక్టీస్ లో ఉంటారని, దీనివల్ల వారి వైద్య వృత్తికి ఇబ్బందులు కలుగుతాయని , ఇప్పుడు విజయవాడకు వెళ్లకుండా కర్నూల్లోనే రెన్యువల్ మరియు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉన్నందున డాక్టర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ విధమైన ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వాన్ని మెడికల్ కౌన్సిల్ను అభినందించారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరి ఇండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినర్సమ్మ లు మాట్లాడుతూ డాక్టర్లకు ఈ విధమైన మంచి అవకాశం కల్పించిన మెడికల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీహరి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశానికి కళాశాల ప్రొఫెసర్ లు పాల్గొన్నారు.


# జూలై 10న రాష్ట్ర వ్యాప్తంగా 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమం

### జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి :జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా




కర్నూలు, జూలై 5 (శ్రీచక్ర): ఈ నెల 10 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, ఆ మేరకు జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. పేరెంట్-టీచర్ మీటింగ్ (పీటీఎం) ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తోందని కలెక్టర్ తెలిపారు..రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూలై 10 వ తేదీన జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాల ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని కలెక్టర్ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా మండలాల్లో డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారులు, ఎంఈఓలు ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు..విద్యార్థులతో స్వయంగా ఆహ్వాన పత్రికలను తయారు చేయించి, కార్యక్రమానికి మంత్రులు, ఎంపీ,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను, ఇతర ప్రజా ప్రతినిధులను,పూర్వ విద్యార్థులను ఆహ్వానించాలన్నారు. సంబంధిత పాఠశాల, కళాశాలల్లో ప్రతిభ సాధించిన వారు ఎవరైనా ఉంటే వారు, షైనింగ్ స్టార్ అవార్డులు తీసుకున్న వారు అలాంటి వారందరిని ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు. అదే విధంగా పాఠశాలలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా సమావేశానికి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు విద్యార్థి కి సంబంధించిన సమగ్ర పురోగతి కార్డులను (హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్స్ ) అందించాలన్నారు. సమావేశంలో పాఠశాల విద్యాపరమైన పనితీరు, కార్యాచరణ ప్రణాళికల గురించి చర్చించాలన్నారు. పాఠశాల అభివృద్ధికి సంబంధించి తల్లిదండ్రుల సలహాలు, సూచనలు కూడా తీసుకోవాలన్నారు. మానసిక ఆరోగ్యం, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సందేశాలు ఇవ్వాలన్నారు. తల్లులకు రంగవల్లుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్ వంటి సరదా ఆటలను నిర్వహించి తల్లిదండ్రుల్లో స్నేహభావాన్ని పెంపొందింప చేయాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ పెరగాలని కలెక్టర్ సూచించారు.. మెగా పేరెంట్స్ టీచర్ డే రోజున గ్రీన్ పాస్ పోర్ట్ - అమ్మ పేరుతో ఒక మొక్క అనే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించడం జరుగుతోంద న్నారు. .విద్యార్థులకు గ్రీన్ పాస్ పోర్ట్ జారీ చేసేందుకు రిజిస్ట్రేషన్ చేయించి, వారితో తల్లి పేరు మీద మొక్కలు నాటించాలని కలెక్టర్ ఆదేశించారు. తరగతి గదులు, పాఠశాల ప్రాంగణాలు సుందరీకరించాలని సూచించారు..తల్లికి వందనం పేరుతో తల్లుల పాదాలకు విద్యార్థులు నమస్కారం చేసే విధంగా కార్యక్రమాన్ని రూపొందించాలని కలెక్టర్ సూచించారు. అదే విధంగా ఆ రోజున శుభ దిన్ భోజనం పేరుతో మధ్యాహ్న భోజనం అందించాలన్నారు.. ఆయా కార్యక్రమాలు నిర్వహించేందుకు కమిటీలు ఏర్పాటు చేసుకుని మెగా పీటీఎం 2.0 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## 22న కర్నూలులో జరగబోయే డిఈఎఫ్ "దివ్యాంగుల సాధికారత ఫోరం" ఆవిర్భావ సభను జయప్రదం చేయండి.




ఎమ్మిగనూర్ ,జులై,5( శ్రీ చక్ర):-ఎమ్మిగనూరు పట్టణంలోని మండల ఆఫీసు ఆవరణలో రాష్ట్ర "దివ్యాంగుల సాధికారత ఫోరం"(డిఈఎఫ్) అధ్యక్షులు బిసి.నాగరాజు విలేకరులతో మాట్లాడుతూ నిన్న విజయవాడలోని ప్రెస్ క్లబ్ లో టిడిపి దివ్యాంగుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీలా జోగిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఎన్డీఏ కూటమికి దివ్యాంగుల ధన్యవాద సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ దివ్యాంగుల సంక్షేమ సేవా సంఘాల సమాఖ్య ముఖ్య నాయకులు హాజరు కావడం జరిగింది, ఈ సమావేశంలో రాష్ట్ర డిఈఎఫ్ గౌరవాధ్యక్షులు మల్లేలఖ్రైడ్ రాజు, అధ్యక్షులు బిసి.నాగరాజు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నడం జరిగిందని ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దివ్యాంగుల ఐక్య సంఘాల వేదిక గౌరవాధ్యక్షులు గా మల్లేలఖ్రైడ్ రాజుని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఈ నెల మంగళవారం 22వ తేదీన శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జరగబోయే దివ్యాంగుల సాధికారత ఫోరం (డిఈఎఫ్) ఆవిర్భావ దినోత్సవ సభ కు సంబంధించిన వాల్ పోస్టర్లు ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రజా సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొనడంతో పాటు మరియు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ దివ్యాంగుల సంక్షేమ సేవా సంఘాల ముఖ్య నాయకులు అలాగే జిల్లాలోని అందరూ దివ్యాంగులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు. కావున ఈ మీటింగ్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె. ఈరన్న, ఉపాధ్యక్షులు కమతం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి,లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం,







ఎమ్మిగనూరు, జులై, 5 (శ్రీ చక్ర):–కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడవక ముందే గృహ నిర్మాణాలకు భారీగా విద్యుత్ ఛార్జీలను పెంచడంతో సామాన్య ప్రజలు విద్యుత్ బకాయిలను చెల్లించలేక అల్లాడిపోతున్నా రని సిపిఐ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. గృహ నిర్మాణాలకు పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని, అలాగే నివాసగృహాలకు బిగిస్తున్న ప్రీపెయిడ్ విద్యుత్ స్మార్ట్ మీటర్లను వెంటనే రద్దు చేయాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు శనివారం రోజు ఎమ్మిగనూరు విద్యుత్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.


## తుంగభద్ర నదికి చేరిన వరద నీరు



మంత్రాలయం, జూలై 5,(శ్రీచక్ర ) :ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంలో తుంగభద్ర నదికి జల కళ సంతరించుకుంది. శనివారం మంత్రాలయంలో తుంగభద్ర నది నిండకుండలా ప్రవహిస్తోంది. కర్నాటక రాష్ట్రంలో కురిసిన వర్షాల కారణంగా హ్పాస్పేట్ లోని తుంగభద్ర (టీబీ డ్యాం) కు భారీ ఎత్తున నీరు చేరుకుంది.డ్యాం నుంచి దాదాపు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ఈ సందర్భంగా తుంగభద్ర నదిలో నీటి ప్రవాహం పెరగడంతో అధికారులు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలుజారీ చేశారు. మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి సమీపంలో తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహించడంతో భక్తాదులు, గ్రామ ప్రజలలు నదిలోకి వెళ్లరాదని సూచించారు.మంత్రాలయం మండల పరిధిలోని నదీపరివాహక ప్రాంతాలైన మాధవరం, రాంపురం, కాచాపురం, చెట్నీహళ్లి గ్రామాల ప్రజలుఅప్రమత్తంగాఉండాలనిఅధికారులు తెలిపారు. మంత్రాలయంలో ముందస్తు చర్యల్లో భాగంగా నదిలోకి ఎవరూ వెళ్లకుండా శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం అధికారులు మైకుల ద్వారా హెచ్చరికలు చేస్తున్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు..

**-ప్రజాసమస్యలు ప్రాధాన్యతక్రమం దశాల వారీగా పరిష్కరానికి చర్యలు తీస్కుకుంటాం-ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి**



మంత్రాలయం, జూలై 5(శ్రీచక్ర) : మండల పరిధిలోని బూదురు గ్రామంలో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి మంత్రాలయం తెదేపా ఇన్చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు.వారు ఆ గ్రామం లో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను ప్రజలకు పంచుతూ ప్రజా సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో దశల వారీ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఐదేళ్ల క్రితం రాష్ట్రంలో దురదృష్టకర పాలనను చూశామని, ప్రజా సమస్యలను ప్రస్తావించిన వారిపై దాడులకు దిగారని విమర్శించారు.విధ్యంసంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. కూటమి పాలనలో రాష్ట్రం ప్రగతి బాటలో పయనిస్తోందని, నియోజకవర్గ వ్యాప్తంగా ప్రాధాన్యత ప్రకారం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమం లో చావిడి వెంకటేశు,మాజీ జెడ్పిటిసి ఆర్ లక్ష్మయ్య,మాలపల్లి లక్ష్మన్న,మోష, అబ్రహం, దాసు,శాంతిరాజు,ఈరన్న, లక్ష్మికాంత్, రాముడు, మంగలి లక్ష్మి కాంతా మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

మంత్రాలయం , జూలై 5,(శ్రీచక్ర) : ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను టీడీపీ మాజీ సర్పంచ్ ఎన్.రఘునాథ్ రెడ్డి శనివారం మండల పరిధిలోని మాధవరం తెదేపా కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ముందుగామాధవరం గ్రామానికి చెందిన గాజుల వరలక్ష్మి కు రూ.61,572 బొమ్మిశెట్టి నవితకు రూ.18,460, షేక్ రైసల్ కు రూ. 45,084 , చెట్నీహళ్లి గ్రామానికి చెందిన కటిగా బడేసాబ్ కు రూ. 25,541 రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరమన్నారు. అన్నారు. టీడీపీ నాయకులు చాపల నాగేష్ , తదితరులు ఉన్నారు.




## ప్రజలకు మెరుగైన జాతీయ రహదారి ఉండే విధంగా 167 వ జాతీయ రహదారిని వెంటనే పూర్తిస్థాయిలో నిర్మించాలి,



ఎమ్మిగనూరు, జూలై ,5( శ్రీ చక్ర):-కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాలను కలిపే అతి ముఖ్యమైన 167 వ జాతీయ రహదారిని అసంపూర్తిగా వదిలివేయడం వల్ల ప్రజలు అటు వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యంగా కర్ణాటకలోని బళ్లారి నుంచి చింతకుంట మీదుగా ఆదోని, ఆలూరు, మంత్రాలయం కు వెళ్లే 167 వ జాతీయ రహదారి లో చింతకుంట సమీపంలో మూడు వంతెనలు అసంపూర్తిగా గత మూడు సంవత్సరాల నుండి నిర్మాణం పూర్తి చేయకుండా వదిలేయడంతో ఈ రోడ్లో భారీ వాహనాలు, బస్సులు, ఇతర వాహనదారులు వెళ్లడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ రోడ్డు మంత్రాలయం కు వెళ్లే భక్తులకు అతి ముఖ్యమైనది అన్నారు. ఇలాంటి రోడ్డును ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలివేయడం చాలా శోచనీయమని విమర్శించారు. అంతేకాకుండా బళ్లారి, జిందాల్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే భారీ వాహనాలు కల్వర్టులు పూర్తి చేయకపోవడం వల్ల ఈ వంతెనలు వద్ద బోల్తా పడటం జరగడం వల్ల అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు.ఈ మూడు కల్వర్టుల వద్ద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు. రోడ్డులో ఉన్న కల్వర్టులు పూర్తికాకపోవడంతో పూర్తిగా ప్రమాదాలకు నిలయంగా మారాయని తెలిపారు. అధికారులు, ప్రభుత్వం కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై అనేక విమర్శలు కూడా వినిపిస్తున్నాయని స్పష్టం చేశారు.బళ్లారి నుంచి హైదరాబాదు, రాయచూర్ మొదలగు ప్రాంతాలకు వెళ్లడానికి కూడా ఇదే రోడ్డు ప్రజలకు అందుబాటులో ఉందని, కాబట్టి అసంపూర్తిగా ఉన్న మూడు బ్రిడ్జిలను వెంటనే నిర్మించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.అలాగే ఆలూరు దాటిన తర్వాత బెలగొండ ఆంజనేయస్వామి గుడి వద్ద కూడా రోడ్డు అసంపూర్తిగానే ఒక కిలోమీటర్ వరకు ఉండటం వల్ల వాహనదారులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. అలాగే చత్ర గుడి నుండి కర్ణాటకలోని ఎర్రగుడి మీదుగా వెళ్లే ఆంధ్ర రాష్ట్ర పరిధిలో ఉన్న పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఉండే రోడ్డు కూడా మూడు కిలోమీటర్ల వరకు పూర్తిగా అధ్వానంగా తయారైందని తెలిపారు. కాబట్టి వెంటనే మన ఆంధ్ర రాష్టమూడు కిలోమీటర్ల రోడ్డును పునర్నిర్మించి కర్ణాటక, ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఇబ్బందులు లేకుండా వాహనదారులు సురక్షితంగా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కోరారు.

## వైసిపి నాయకులు నోరు అదుపులో ఉంచుకోకపోతే మూల్యం చెల్లిస్తారు.. మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్



వెల్దుర్తి జులై 05 (శ్రీ చక్ర) : వైసిపి నాయకులు నోటిని అదుపులో ఉంచుకోకపోతే తగిన మూల్యం చెల్లిస్తారని మాజీ ఎంపీపీ టిడిపి టిడిపి నాయకులు జ్ఞానేశ్వర్ గౌడ్ హెచ్చరించారు. వెల్దుర్తి పట్టణం లోని తన స్వగృహం నందు శనివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టిడిపి నాయకుల మధ్య సవ లక్ష విభేదాలు ఉంటాయి అన్నారు. వైసిపి నాయకులకు ఏ విషయం ఎలా మాట్లాడాలో తెలుసుకోకపోతే ఇబ్బందులు పడతారన్నారు. మా నాయకుడు వైసిపి సర్పంచ్ ముత్యాల శైలజను మహిళ సర్పంచ్ గా వేము గౌరవించామన్నారు. బట్టలు ఊడదీసి కొడతామన్నది ఆమెను కాదు అని పేర్కొన్నారు. బుడంకాయల దొంగ అంటే భుజాలు తడుముకోవడం ఎందుకు అన్న రీతిలో సమాధానం ఇచ్చారు. ఎమ్మెల్యే కే ఈ శ్యాం బాబు ఆదేశాల మేరకు మేము అందరం కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. మాపై బురదజల్లే వ్యవహారాలు మానుకుంటే మంచిదన్నారు. పంచాయతీ కార్యాలయంలో అడుగడుగునా అవినీతి చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వంలో మీ సర్పంచును అడ్డుపెట్టుకొని లక్షల్లో కొల్లగొట్టారని దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వంలో పన్ను వసూలు చేయకుండా భ్రష్టు పట్టించిన నీచ సంస్కృతి వైసిపి పార్టీ దేనిని అన్నారు. ఇంకా మీకు ఎక్కడ ప్రజా ధారణ ఉందని అనుకుంటున్నారు. మీ జగన్మోహన్ రెడ్డి పరిపాలన చూసి 11 సీట్లకు ప్రజలు ఇవ్వడం సిగ్గుచేటు కాదా అని ప్రశ్నించారు. కల్లబొల్లి మాటలు చెప్పి దళిత సర్పంచ్ను అడ్డుపెట్టుకొని మాట్లాడడం మీ వైసీపీ పార్టీ దిగజారుడు ప్రజలు చూస్తున్నారన్నారు. అధికారుల పర్యవేక్షణ లేకుండా సర్పంచ్ సొంత నిర్ణయాలు తీసుకొని సిసి రోడ్లు మురికి కాలువలు నిర్మిస్తే బిల్లులు రావు అన్నారు. గత ప్రభుత్వంలో టిడిపి హయాంలో చేసిన పనులు మేము ఒక పద్ధతిగా బిల్లులు శాంక్షన్ చేయించుకున్నాము తప్ప మీలాంటి నీచ సంస్కృతికి దిగజారలేదని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఎంపీపీ పదవి జ్ఞానేశ్వరుడి పుణ్యమేనని తెలిపారు. మనుషులను చులకనగా చేసి మాట్లాడితే సహించమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఐజయ్య, వీరభద్రుడు, కరెంటు హరి, బాలరాజు, నాయకంటి హరి, నాగ సురేంద్ర, దాది పోగు రాజేష్ , బోయ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో 12,558 కేసులు పరిష్కారం

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్థి**








కర్నూల్ లీగల్, జులై 5 (శ్రీ చక్ర): కర్నూలు జిల్లా కోర్టులలో నిర్వహించిన జాతీయలోక్ అదాలత్ లో 12,558 కేసులు పరిష్కారం అయ్యాయని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్థి అన్నారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవసదన్ లో జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో శ్రీశైలం ప్రాజెక్టు భూసేకరణలో నష్టపోయిన 55 మంది రైతుల వారసులకు రూ.34,83,000/- నష్టపరిహార చెక్కులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్థి వారికి అందజేశారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ మొత్తం రెండు జిల్లాల్లో 22 బెంచీలను ఏర్పాటు చేసి 12558 కేసులను పరిష్కరించామని తెలిపారు. ఈ సమావేశంలో 1వ అదనపు జిల్లా జడ్జి కమలాదేవి, 6వ అదనపు జిల్లా జడ్జి వాసు, ఏసీబీ కోర్టు జిల్లా జడ్జి శ్రీవిద్య, 4వ అదనపు జిల్లా లీలావతి, సిబిఐ కోర్టు జిల్లా జడ్జి శోభా రాణి, సీనియర్ సివిల్ జడ్జి దివాకర్ మరియు జూనియర్ సివిల్ జడ్జి సరోజనమ్మ, కర్నూల్ టౌన్ డిఎస్పి బాబు ప్రసాద్, కోర్టుమనిటరింగ్ సి ఐ. రామానాయుడు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, శాశ్వత లోక్ అదాలత్ జడ్జి వెంకట హరినాథ్, రిటైర్డ్ జిల్లా జడ్జి లక్ష్మీనరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ కార్యకర్త భౌతికకాయనిక నివాళి



మంత్రాలయం , జూలై 5, (శ్రీచక్ర) :మంత్రాలయం మండలం చెట్నిహళ్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త పద్మశాలి దేవగట్టు ఈరన్న అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మంత్రాలయంతెదేపాబాధ్యుడుఎన్ రాఘవేంద్ర గ్రామ వెళ్ళి ఈరన్న భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మాధవరం రామి రెడ్డి కుటుంబం , తెలుగుదేశం పార్టీ మీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ధైర్యం చెబుతూ భరోసానిచ్చారు. మంత్రాలయం మాజీ జెడ్పిటిసి ఆర్.లక్ష్మయ్య,మాలపల్లి లక్ష్మన్న గ్రామ నాయకులు చాపల నాగేష్ మేకల మల్లేష్ లక్ష్మయ్య వీరేష్ గోపాల్ నాగరాజు తిమ్మరాజు పరమేష్ మరియు టిడిపి గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య



మంత్రాలయం, జూలై 5(శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని మాధవరంగ్రామంలో తలారి బోయలక్ష్మి(31)ఫ్యాన్ కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం జరినట్లు మాధవరం ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.తలారి బోయ లక్ష్మి గత కొంత కాలంగా అనారోగ్య కారణాలతో జీవితం మీద విరక్తి చెంది ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకునట్లు మృత రాలి అన్న బిఎన్ భీమరయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

## భీమవరం కోర్టులో జరిగినజాతీయ లోక్ అదాలత్ లో1170 కేసులు రాజీ







భీమవరం జూలై 5, (శ్రీ చక్ర)రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు భీమవరం మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ చైర్మన్ 3వ అదనపు జిల్లా జడ్జి గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఫోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి డాక్టర్ . బి.లక్ష్మి నారాయణ అధ్యక్షతన శనివారం భీమవరంలో వున్న అన్ని కోర్టుల్లో సివిల్ మరియు క్రిమినల్ కేసుల పరిష్కారం నిమిత్తం "జాతీయ లోక్ అదాలత్" నిర్వహించారు. కక్షిదారుల సౌకర్యార్థం ఐదు బెంచ్ లు ఏర్పాటు చేసారు. 3వ అదనపు జిల్లా కోర్టు లో పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేసిన బెంచ్ కు న్యాయమూర్తిగా డాక్టర్ బి.లక్ష్మి నారాయణ వ్యవహరించారు. 3వ అదనపు జిల్లా కోర్టు మినహా మిగిలిన అన్ని కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న సివిల్ కేసులు మరియు బ్యాంకు, బిఎస్ఎన్ఎల్ మొండి బాకీల కేసుల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేసిన బెంచ్ కు న్యాయమూర్తిగా సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఎం.సుధారాణి వ్యవహరించారు. అదేవిధంగా ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు లో పెండింగ్ లో ఉన్న క్రిమినల్ కేసుల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేసిన బెంచ్ కు న్యాయమూర్తిగా ఆ కోర్టు జడ్జి జి.సురేష్ బాబు, 1వ అదనపు జుడీషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ కోర్టు లో పెండింగ్ లో ఉన్నారా క్రిమినల్ కేసుల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేసిన బెంచ్ కు న్యాయమూర్తిగా ఆ కోర్టు జడ్జి పి.హనీషా, 2వ అదనపు జుడీషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ కోర్టు లో పెండింగ్ లో ఉన్న క్రిమినల్ కేసుల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేసిన బెంచ్ కు న్యాయమూర్తిగా ఆ కోర్టు జడ్జి ఎన్ జ్యోతి పాల్గొన్నారు.బెంచ్ సభ్యులుగా న్యాయవాదులు జి.వి.స్టీవెన్ బాబు, ఎం.బాల పరమేశ్వరరావు, జి.సుధాకర్, వి.మోహనరావు, సంఘ సేవకులు సిహెచ్ .ఝాన్సీ లక్ష్మి పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు అధ్యక్షులు యేలేటి యోహాన్ (న్యూటన్) ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ తరపున కక్షిదారులకు పులిహోర, మంచినీళ్ళ ప్యాకట్లను అందజేసారు.ఈ రోజు జాతీయ లోక్ అదాలత్ లో సివిల్ కేసులు - 21, మోటార్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కేసులు - 14, క్రిమినల్ కేసులు - 303, అడ్మిషన్లు - 801 మొత్తం - 1170 కేసులు రాజీ అయినాయి. సుమారు మూడు కోట్ల ముప్పై లక్షల రూపాయలు విలువైన కేసులు రాజీ అయినాయి.

## ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం మహిళల ఉపాధికి వరం



వరదయ్యపాలెం,జూలై 5(శ్రీచక్ర):ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్,బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ అండ్ ఈడబ్ల్యూఎస్ వారి సహకారంతోబీసీ మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం టైలరింగ్,వరదయ్యపాలెం సచివాలయం మేడ పైన నిర్వహిస్తున్నారు.ప్రస్తుతం 115 మంది శిక్షణ పొందుతున్నారు.ఇది మా జీవితంలో ఒక కొత్త ఆశ అని, నేర్చుకుని ప్రారంభిస్తే స్వయం ఉపాధి తో పాటు కుటుంబాన్ని కూడా ఆదుకోవచ్చు అని ఓ మహిళ ఆనందంగా పేర్కొంది.ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమం లోకాంబాకం,బత్తల వల్లం, వడ్డీపాలెం, కంచెరపాలెం, ముస్లింపాలెం, గౌసియానగర్, రామిరెడ్డి పాలెం, అయ్యావారిపాలెం, పద్మావతి పురం,అవంతి కాలనీ, ఇందిరానగర్, సంతవేలూరు,తదితర ప్రాంతాల వారు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమంలో శిక్షణ పొందుతున్నారు.

## చోళసముద్రంలో పోలీస్ పల్లెనిద్ర



హిందూపురం జూలై 05 జిల్లాపోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు లేపాక్షి మండల పరిధిలోనిచోళ సముద్రం గ్రామంలో శుక్రవారం రాత్రి పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగారూరల్ సీఐ జనార్ధన్ ఆధ్వర్యంలోశాంతి భద్రతలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి పలు విషయాలు సూచించారు, ప్రధానంగా పోలీసులు పల్లెనిద్ర చేసి గ్రామీణ ప్రాంతాల స్థితిగతులు, వారి యొక్క జీవన విధానం గూర్చి తెలుసుకున్నారు , గ్రామంలో నెలకొన్న శాంతి భద్రతలసమస్యలపై అడిగి తెలుసుకున్నారు, ఆస్తి తగాదాలు ,నేరాలు-ఘోరాలు, రోడ్డు ప్రమాదాలు,మహిళల భద్రత, ఆత్మహత్యలు, పిల్లల సంరక్షణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీఐ జనార్ధన్ క్లుప్తంగా వివరించారు, అనుకోకుండా జరిగే కొన్ని సంఘటనలు తెలుసుకోవడానికి సి సి కెమెరాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు, శాంతిభద్రతలు తలెత్తినప్పుడు తమ దృష్టికి తీసుకొస్తే తక్షణం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు,ఈ కార్యక్రమం లో లేపాక్షి ఎస్సై నరేంద్ర ,పోలీసులు గ్రామస్తులు పాల్గొన్నారు

## గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమం అభివృద్ధి పరుగులు పెట్టిస్తాం..-రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**-వలసలు నివారించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది-ఎమ్.ఎస్.ఎమ్ ఈ పార్క్ ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తాము**

**- మంత్రాలయం నియోజకవర్గం, కోసిగి మండలంలోని కోల్మానిపేటలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టి.జి భరత్**

**-ఇంటింటికీ తిరిగి ఏడాది పాలనలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించిన మంత్రి టి.జి భరత్**







మంత్రాలయం, జూలై 5(శ్రీచక్ర) : తమ ప్రభుత్వ ఏడాది పాలనలో చేసిన సంక్షేమం, అభివృద్ధి పనులతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. శనివారం సాయంత్రం మంత్రాలయం నియోజకవర్గం కోసిగి మండలంలోని కోల్మాన్ పేట గ్రామంలో టిడిపి ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి తో కలిసి ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ఏ ఏ పథకాలు అందాయని ఆయన మహిళలను అడగగా తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందాయని వారు తెలిపారు. ఇంట్లో ఉన్న పిల్లలందరికీ తల్లికి వందనం డబ్బులు అందడంతో ఎంతో సంతోషంగా ఉందని వారు చెప్పారు. మంత్రి టీజీ భరత్ విద్యార్థులతో మాట్లాడిన సమయంలో టీచర్ల కొరత ఉందని విద్యార్థులు చెప్పారు. డీఎస్సీ రిక్రూట్మెంట్ జరుగుతుందని త్వరలోనే టీచర్ల కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని టీజీ భరత్ విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఆదోని, ఆలూరు హాస్పిటల్స్ లో మందులు సక్రమంగా అందేలా చూడాలని పలువురు గ్రామస్తులు మంత్రికి తెలుపగా ఈ సమస్యను తీర్చేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన వారికి హామీ ఇచ్చారు. అనంతరం మరో వీధిలో మహిళలు, వృద్ధులతో మాట్లాడి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని ఆయన చెప్పారు. చిన్నచిన్న సమస్యలు ఏమైనా ఉంటే ప్రజలు తమకు చెబుతున్నారని వీటి ద్వారా వెంటనే పరిష్కరించేందుకు తాము కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రభుత్వం ఎం ఎస్ ఎం ఈ పార్కులు ఏర్పాటు చేస్తుందని చెప్పారు. మంత్రాలయం నియోజకవర్గంలో ఈ పార్కు ఏర్పాటు చేసి వలసలు నివారించేందుకు కృషి చేస్తామన్నారు. మంత్రి నారా లోకేష్ విద్యా శాఖలో సమూల మార్పులు తీసుకొస్తున్నారని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఏపీలో విద్యావ్యవస్థ ఉండేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. హామీ ఇచ్చిన విధంగా త్వరలోనే రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది అన్నారు. హామీ ఇచ్చిన విధంగా ఉచిత బస్సు పథకం కూడా అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకురాలు గుడిసె కృష్ణమ్మ, తదితర సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్యవేడు నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించండి

**అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి**

**జిల్లా కలెక్టర్, జేసీలను కోరిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**





సత్యవేడు,జూలై5(శ్రీచక్ర) సత్యవేడు నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని,రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు,జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు.శనివారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తిరుపతి లోని కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని కలెక్టర్ వెంకటేశ్వర్లు,జేసీ శుభం బన్సల్ లను కలిసి సత్యవేడు లో పెండింగ్ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని,రెవిన్యూ సమస్యలకు పరిష్కారం కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఇందులో ప్రధానంగా టీపీ కోట రోడ్డు,దాసుకుప్పం రోడ్డు నిర్మాణం,అరణియార్ ఆధునికీకరణ పనులతో పాటు నియోజకవర్గంలోని పలు వంతెనలు నిర్మాణాలకు నిధులు కేటాయించాలని కలెక్టర్ వెంకటేశ్వర్లుకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.అలాగే నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ,సీ.జే.ఎఫ్.ఎస్ భూములు పంపిణీ,పలు గ్రామాల్లో స్మశానాలకు స్థలం,దారి సమస్య పరిష్కారం చూపాలని జేసీ శుభం బన్సల్ ను కోరారు.అలాగే గత నెల నియోజకవర్గం లో జేసీ పర్యటించిన సమయంలో వచ్చిన వినతుల పరిష్కారంపై ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్ తో చర్చించారు.సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలని కలెక్టర్ వెంకటేశ్వర్లు,జేసీ శుభం బన్సల్ లకు ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం విజ్ఞప్తి చేశారు.తన వినతులను కలెక్టర్,జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు.

## చేనేత వస్త్రాలు ధరించండి చేనేతన్నలకు చేయూతనివ్వండి

**ఆప్కోలో ఆషాఢం డిస్కౌంట్ సేల్స్**



తిరుపతి,జూలై 5(శ్రీచక్ర):ఆషాఢ మాసము సందర్భముగా ఆప్కో వారు అమ్మకములపై 30% నుండి 50% డిస్కౌంట్ వరకు యిస్తున్నట్లు ఆప్కో మండల వాణిజ్య అధికారి యన్. కోటేశ్వరరావు తెలుపడమైనది.తిరుపతి పట్టణం గాంధీ రోడ్డులో గల ఆప్కో షోరూము (వకుళాభవన్),శ్రీనివాసం టీటీడీ కాంప్లెక్స్ లోని ఆప్కో షోరూము, తిరుమల సప్తగిరి సర్కిల్ వద్ద గల ఆప్కో మెగా షోరూముల యందు అలాగే నెల్లూరు(వినాయక థియేటర్ వద్ద),చిత్తూరు (ఓటికే స్ట్రీట్) లోని ఆప్కో షోరూములలో ఈ డిస్కౌంట్ అవకాశం ప్రజలకు అందుబాటులో ఉంటుంది.అన్నిరకముల వస్త్రములపై 30% డిస్కౌంట్ మరియు ఎంపిక చేసిన వస్త్రాలపై 35% నుండి 50% వరకు డిస్కౌంట్ ఉంటుంది. అప్కోలో వివిధ రకాల పేరెన్నిక గన్న మంగళగిరి,బందరు, రాజమండ్రి,ఉప్పాడ,వెంకటగిరి, మాధవరం,చీరాల కాటన్ మరియు పట్టు చీరలు,డ్రస్ మెటీరియల్స్,రెడీమేడ్ షర్టులు,దుప్పట్లు,ధోవతులు,లుంగీలు, టవల్స్ మొదలగు అన్ని రకముల చేనేత వస్త్రములపై 30% డిస్కౌంట్ యివ్వబడుచున్నది.రానున్న సెలవు దినాలలో కూడా అప్కో షోరూములు తరచి ఉంటాయని,ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆప్కో మండల వాణిజ్య అధికారి యన్.కోటేశ్వరరావు తెలుపడమైనది.చేనేత కార్మికులు నేసిన వస్త్రాలను విరివిగా ప్రజా బాహుళ్యంలోకి తీసుకువెళ్ళే లక్ష్యంతో ఆన్ లైన్ లో చేనేత వస్త్రాలను విక్రయించేందుకు ఆప్కో ఏర్పాట్లు చేసింది.ఈ నేపథ్యంలో అంతర్జాల మార్కెటింగ్లోకిప్రవేశించేందుకు ఆప్కో యాజమాన్యం అడుగులు వేసి,ఆప్కో అధికారిక వెబ్ సైట్ హ్టీజు://www.apco fabrics. com నీ ప్రారంభించింది.అన్ని రకముల చేనేత వస్త్రములను ఆప్కో అధికారిక వెబ్ సైట్ www.apcoha ndlooms.com/నీఎ లో వినియోగదారులు చుసుకొని ఆన్ లైన్ ద్వారా బుక్ చేసుకొని మీ ఇంటికి నేరుగా పొందవచ్చునని ఆప్కో మండల వాణిజ్య అధికారి యన్. కోటేశ్వర రావు తెలిపారు.చేనేత వస్త్రాలను ధరించండి పర్యావరణాన్ని కాపాడండి. చేనేత వస్త్రాలను విరివిగా కొనండి నేతన్నలకు చేయూతనివ్వాలని కోరారు.



## లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**8 గంటల పని విధానాన్ని కొనసాగించాలి**



వరదయ్యపాలెం,జూలై 5(శ్రీచక్ర): జూలై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని అందుకు అనుసరించాల్సిన వ్యూహం కోసం ఏఐటీయూసీ సత్యవేడు నియోజక వర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం వరదయ్య పాలెం మండల కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై 8న జరుగుతున్న సార్వత్రిక సమ్మె తిరుపతి జిల్లాలో ముఖ్యంగా వరదయ్యపాలెంలో కార్మిక సత్తా చాటాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సమర శంఖం పూరిం చాలని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు మరియు ముఖ్యంగా 29 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం జరిగిందని,భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం తిరిగి పునరుద్ధరిస్తామని కూటమి నేతలు ఇచ్చిన వాగ్దానం వెంటనే అమలు పరచాలని అందుకు వరదయ్యపాలెం నుండే శ్రీకారం చుడతామని అందుకోసం వరదయ్యపాలెంలో త్వరలో భవన నిర్మాణ కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిపి సమస్యలను గుర్తించి కోరికల పత్రం తయారు చేసి డి సి ఎల్ కార్యాలయం వరకు వచ్చి సమస్యల పరిష్కారం కు పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలుచేపడతామని అందుకు వరదయ్యపాలెంలోని భావన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున సిద్ధపడాలి అని ఆయన పిలుపునిచ్చారు " 4 లేబర్ కోడ్ లు అమలు అయితే కార్మికులకు ఉరి తాల్లే " ఈ లేబర్ కోడ్ లు అమలులోకి వస్తే ఎనిమిది గంటల పని విధానం రద్దయి 10 నుండి 12 గంటలు పనిచేయవలసి వస్తుందని సంఘం పెట్టుకునే హక్కు ను కార్మిక వర్గం కోల్పోతారని సమ్మె చేసే హక్కును కార్మిక వర్గం వదులుకోవాల్సి వస్తుందని కార్మిక శాఖను నిర్వీర్యం చేసి బేరసారాలు ఆడుకునే హక్కును కార్మిక వర్గం వదులుకోవలసిన పరిస్థితిలు వస్తున్నాయని దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు సార్వత్రిక సమ్మె....ఈ సమ్మెలో కార్మిక వర్గం సత్తా చాటాలని వరదయ్య పాలెం లో కార్మిక వర్గం కథలాలని వారు అన్నారు " రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేఖ విధానాలు నశించాలి " అలాగే రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని సాహసం మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ క్యాబినెట్ చేపట్టిందని నరేంద్ర మోడీ మెప్పు కోసం పెట్టుబడిదారుల ను సంతోష పరచడంలో భాగంగా కూ టమి క్యాబినెట్ ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 10 గంటలకు పైగా పని చేయాలి అని తీర్మానం చేయడం ఏమిటని.. అలాగే మహిళ కార్మికులతో వారి అనుమతితో సంబంధం లేకుండా రాత్రి షిఫ్టులలో పనిచేయాలని క్యాబినెట్ తీర్మానం చేయడం అంటే బ్రిటిష్ వారి కన్నా కార్మిక వర్గానికి ద్రోహం చేయడమేనని తెలుగు మహిళా కార్మికులను అవమాన పరచడమేనని అలాగే రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజన కార్మికులకు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లలో పనిచేస్తున్న లక్షలాదిమంది కార్మికులకు వర్తించేలా వెంటనే జీవోను విడుదల చేయాలని..ఇప్పుడు సంక్షేమ పథకాలకు వీరికి వర్తించటం లేదని ఆ రకంగా అన్యాయం జరుగుతుందని కనీస వేతనం 26 వేలు ఇవ్వక సంక్షేమ పథకాలు అమలుపరచకుండా కార్మికులకు కూటమి ప్రభుత్వం తీవ్రమైన ద్రోహం చేస్తోందని.. ఎన్నికలలో సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఏమైందని మహిళలకు ఉచిత బస్సు ఏమైందని మహిళలకు ఆసరా లేకుండా పోతుందని రాష్ట్రంలో కుర్చీ కోసం కొట్లాట అధికారం కోసం ఆరాటం తప్ప కార్మికులకు యువకులకు నిరుద్యోగులకు మహిళలకు ఓటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసింది ఏమీ లేదని అలాగే ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉపాధి హామీ చట్టం రక్షణకై అలాగే పంటలకు గిట్టుబాటు ధరలపై జరుగుతున్న జూలై 9 వ తారీకు జరిగే సార్వత్రిక సమ్మె విజయవంతంతో ఏఐటియుసి నాయకులు మనం ముందుండాలని కృషి చేయాలని అందులో భాగంగా ఉండాలని అందుకోసం ఏఐటీయూసీ కార్యకర్తలు కార్మిక వర్గాన్ని సమీకరించి 9వ తేదీన జరిగే ప్రదర్శనలు నిరసనలలో పెద్ద ఎత్తున పాల్గొనేలా చేయాలి అని వారు పిలుపునిచ్చారు.స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపాలని ఏడాది గడుస్తున్న సమస్యలు ఇంకా తీయడం లేదని మునిసిపల్ పంచాయతీ కార్మికులకు న్యాయం జరగాలని కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని మామిడి రైతులకుగిట్టుబాటు ధర కల్పించాలని అందుకోసం సార్వత్రిక సమ్మెలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం కదలి రావాలి అని6 వ తేదీన జరిగే బైక్ ర్యాలీలలో 9వ తేదీన జరిగే నిరసన కార్యక్రమాలలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం కదలి రావాలని సమావేశం తీర్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ నాయకులు చంద్ర.ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు వాణి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కోటేశ్వరరావు సిద్దులయ్య,సుబ్రహ్మణ్యం, ఏఐటీయూసీ నాయకులు ఎనర్జీ ఎంప్లేయస్ యూనియన్ నాయకులు సుధీర్ బాబు సీనియర్ నాయకులుదొరస్వామి, కృష్ణమూర్తి,హైమావతి, దామోదరం,సుశీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

# వారికి విరాట్ కోహ్లీ మాటే శాసనం: వీరేంద్ర సెహ్వాగ్




టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. కోహ్లీ తన ఆటతో మైదానం బయట కూడా తీవ్ర ప్రభావం చూపాడని కొనియాడాడు. కోహ్లీ అభిమానులకు అతని మాటే శాసనమని చెప్పుకొచ్చాడు. మరే ఆటగాడు కూడా ఇలాంటి ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సంపాదించుకోలేదని, కోహ్లీ ఏది చెబితే తన అభిమానులు అది చేస్తారని తెలిపాడు. ఇందుకు రెండు సంఘటనలను ఉదహారణగా పేర్కొన్నాడు. నిషేధం తర్వాత స్టీవ్ స్మిత్ రీఎంట్రీ ఇచ్చినప్పుడు అతన్ని అభిమానులు గేలి చేస్తుంటే కోహ్లీ అడ్డుకున్నాడని గుర్తు చేశాడు. అలాగే అఫ్గానిస్థాన్ ప్లేయర్ నవీన్ ఉల్ హక్ విషయంలో ఇలానే జరిగిందని చెప్పాడు.'విరాట్ కోహ్లీ మాటలకు అభిమానులు విలువ ఇస్తారు. వారికి అతని మాటే శాసనం. కోహ్లీ ఏది చెప్పినా పాటిస్తారు. స్టీవ్ స్మిత్ నిషేధం నుంచి తిరిగి వచ్చిన తర్వాత అభిమానులు ఛీటర్ అంటూ హేళన చేస్తుంటే కోహ్లీ అడ్డుకున్నాడు. స్మిత్‌ను హేళన చేయవద్దని, ఎంకరేజ్ చేయాలని సూచించాడు. ఈ ఘటన అందరికి గుర్తే ఉండి ఉంటుంది. 2023 వన్డే ప్రపంచకప్ సందర్భంగా కూడా నవీన్ ఉల్ హక్ విషయంలో కూడా ఇలానే జరిగింది. నవీన్ ఉల్ హక్‌ను అభిమానులు గేలి చేస్తుండగా కోహ్లీ అడ్డుకున్నాడు. గేలి చేయకుండా ఎంకరేజ్ చేయాలని చెప్పాడు. ఈ రెండు సందర్భాల్లో కోహ్లీ సూచనలను ఫ్యాన్స్ పాటించారు.'అని ఓ ఇంటర్వ్యూలో సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు.టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్ కోహ్లీ.. ప్రస్తుతం లండన్‌లో తన కుటుంబంతో గడుపుతున్నాడు. టీ20 ఫార్మాట్‌కు కూడా వీడ్కోలు పలికిన కోహ్లీ.. కేవలం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నాడు. టీమిండియా కెప్టెన్‌గా విరాట్ కోహ్లీ 68 టెస్ట్‌ల్లో 40 విజయాలు అందించాడు. భారత క్రికెట్ చరిత్రలోనే అత్యంత సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా నిలిచాడు. గతేడాది కోహ్లీ తీవ్రంగా తడబడ్డాడు. 22.47 సగటుతోనే పరుగులు చేశాడు. దాంతో అతనిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలోనే అతను రిటైర్మెంట్ ప్రకటించాడు. మరోవైపు ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న టీమిండియా.. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా రెండో టెస్ట్ ఆడుతోంది.

# పాపం సిరాజ్.. ఈ 6 వికెట్లు బుమ్రానే తీసి ఉంటే..!



ఇంగ్లండ్ గడ్డపై టీమిండియా స్టార్ పేసర్, తెలంగాణ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్ నిప్పులు చెరిగాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో (6/70) ఆరు వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు. అతని ధాటికి ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 407 పరుగులకు ఆలౌటైంది. దాంతో భారత్‌కు 180 పరుగుల భారీ ఆధిక్యం దక్కింది.మహమ్మద్ సిరాజ్ ధాటికి జాక్ క్రాలీ(19), బెన్ స్టోక్స్(0), జో రూట్(22), బ్రైడన్ కార్స్(0), జోష్ టంగ్(0), షోయబ్ బషీర్(0)లు పెవిలియన్ చేరారు. 6 వికెట్లు తీసినా.. మహమ్మద్ సిరాజ్‌కు రావాల్సిన గుర్తింపు రావడం లేదని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. ఈ 6 వికెట్లే బుమ్రా తీసి ఉంటే మాజీ క్రికెటర్లు, బ్రాడ్‌కాస్టర్స్, మీడియా అహో ఓహో అంటూ ఆకాశానికెత్తేదని అభిప్రాయపడుతున్నారు.సౌతిండియా ప్లేయర్ కావడంతోనే సిరాజ్‌పై వివక్ష చూపిస్తున్నారని, అందులో ముస్లిం కావడంతో పెద్దగా పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. మాజీ క్రికెటర్లు ఒక్కరు కూడా సిరాజ్ ప్రదర్శనను కొనియాడటం లేదని మండిపడుతున్నారు. జస్‌ప్రీత్ బుమ్రా గైర్హాజరీలో సిరాజ్ సగటు బాగుందని, రికార్డ్స్ కూడా బాగున్నాయని కామెంట్ చేస్తున్నారు. సిరాజ్ తన అద్భుత ప్రదర్శనతో బుమ్రా లేని లోటును తీర్చాడని, అతనికి సరైన గుర్తింపు ఇవ్వాలని కామెంట్ చేస్తున్నారు.180 పరుగుల భారీ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా మూడో రోజు ఆట ముగిసే సమయానికి 13 ఓవర్లలో వికెట్ నష్టానికి 64 పరుగులు చేసింది. దూకుడుగా ఆడిన యశస్వి జైస్వాల్(22 బంతుల్లో 6 ఫోర్లతో 28) నిరాశపర్చగా.. కరుణ్ నాయర్(7 బ్యాటింగ్)తో కలిసి కేఎల్ రాహుల్(28 బ్యాటింగ్) మరో వికెట్ పడకుండా మూడో రోజు ఆటను ముగించాడు. జోష్ టంగ్‌కు ఓ వికెట్ దక్కింది. ప్రస్తుతం భారత్ ఆధిక్యం 244 పరుగులకు చేరింది.అంతకుముందు 77/3 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 407 పరుగులకు ఆలౌటైంది. జెమీ స్మిత్(207 బంతుల్లో 21 ఫోర్లు, 4 సిక్సలతో 184 నాటౌట్), హ్యారీ బ్రూక్(234 బంతుల్లో 17 ఫోర్లు, సిక్స్‌తో 158) భారీ సెంచరీలతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ఈ ఇద్దరే 6వ వికెట్‌కు 303 పరుగులు జోడించారు. ఈ జోడీని ఆకాశ్ దీప్ విడదీసాడు. హ్యారీ బ్రూక్‌ను క్లీన్ బౌల్డ్ చేసి మ్యాచ్‌ను భారత్‌వైపు మలుపు తిప్పాడు.

# ఉత్కంఠ పోరులో భారత్ పరాజయం

ఎఔఆ లబ ఇఔఉ: ఇంగ్లాండ్ జట్టుతో లండన్ వేదికగా జరిగిన మూడో టీ20లో భారత మహిళల జట్టు పరాజయాన్ని చవిచూసింది. చివరి వరకు నువ్వా నేనా అన్నట్లు సాగిన ఉత్కంఠ పోరులో భారత్‌పై ఇంగ్లాండ్ పైచేయి సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టుపై ఇంగ్లాండ్ 5 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ ఓపెనర్లు సోఫియా డంక్లీ 75 పరుగులు, వ్యాట్ హాడ్జ్ 66 పరుగులతో అద్భుతంగా రాణించారు. భారత బౌలర్లలో అరుంధతీ రెడ్డి, దీప్తి శర్మలు తలో 3 వికెట్లు పడగొట్టగా.. శ్రీ చరణి 2, రాధా యాదవ్ ఒక వికెట్ తీశారు.ఆ తర్వాత 172 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ బరిలోకి దిగిన టీమిండియా 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 166 పరుగులు మాత్రమే చేసింది. చివరి 2 ఓవర్లలో టీమిండియా విజయానికి 20 పరుగులు అవసరం కాగా.. 19వ ఓవర్లో 8 పరుగులు వచ్చాయి. చివరి ఓవర్‌లో టీమిండియా విజయానికి 12 పరుగులు అవసరమయ్యాయి. క్రీజులో హర్మన్ ప్రీత్ కౌర్ ఉండడంతో విజయం భారత్‌దే అని అంతా భావించారు. కానీ చివరి ఓవర్ వేసిన ఇంగ్లండ్ పేసర్ లారెన్ బెల్ అద్భుతంగా బౌలింగ్ చేసి తొలి 5 బంతుల్లో 6 పరుగులు మాత్రమే ఇచ్చింది. చివరి బంతికి 6 రన్స్ అవసరం కాగా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ క్యాచ్ ఔటైంది. ఈ క్రమంలో భారత్ 5 పరుగుల తేడాతో పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది.భారత బ్యాటర్లలో ఓపెనర్లు స్మృతి మంధాన(49 బంతుల్లో 56) అర్ధ శతకం బాదగా.. షఫాలీ వర్మ(27 బంతుల్లో 47) చెలరేగిపోయింది. జెమిమా రోడ్రిగ్స్(20), హర్మన్ ప్రీత్ కౌర్(23) పరుగులు చేశారు.

# మరోసారి షమీపై హసీన్ ఆరోపణలు.. కుటుంబాన్ని నాశనం చేశావంటూ..

కోల్‌కతా: టీం ఇండియా పేసర్ మహ్మద్ షమీపై అతని మాజీ భార్య హసీన్ మరోసారి వార్తల్లో నిలిచారు. కొన్నేళ్ల క్రితం షమీ తనను గృహహింసకు గురి చేశాడని.. హసీన్ చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా వీరిద్దరి విడాకుల గురించి కోల్‌కతా న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో షమీపై ఆరోపణలు చేస్తూ.. హసీన్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ పెట్టారు. షమీది క్యారెక్టర్ లేనితనమని, దురాశ, క్రూరమైన మనస్తత్వంతో సొంత కుటుంబాన్ని చేజేతులా నాశనం చేసుకున్నాడని ఆమె పేర్కొన్నారు. క్రిమినల్స్‌కి డబ్బు ఇచ్చి తనను హత్య చేసేందుకు ప్రయత్నించాడని.. తన పరువు తీసేందుకు, ఓడించేందుకు యత్నించి విఫలమయ్యాడని ఆమె అన్నారు. దాని వల్ల ఏం సాధించావు? అని ప్రశ్నించారు."క్రిమినల్స్, వేశ్యలకు ఇచ్చిన డబ్బు మన కుమార్తె చదువు కోసం, మన భవిష్యత్తు కోసం ఉపయోగించి ఉంటే.. మన కుటుంబం ఉంతో సంతోషంగా ఉండేది. ఎంతో మర్యాదగా మనం జీవించే వాళ్లం. నాకు భగవంతుడు ఎంతో సహనం ఇచ్చాడు. అందుకే ఏళ్ల తరబడి న్యాయం కోసం పోరాడుతున్నాను.. ఉంటాను కూడా. నువ్వు ఎంత మంది క్రిమినల్స్‌తో చేతులు కలిపినా.. నన్ను ఏం చేయలేకపోయావు. నాపై నిందులు వేసి మద్దతు సంపాదించుకోగలవు.. కానీ, ఏదో ఒక రోజు నీకు కష్టకాలం వస్తుంది. నీకు అండగా నిలిచిన వాళ్లే నిన్ను తరలిమేస్తారు. చట్టంపై నాకు నమ్మకం ఉంది" అంటూ హసీన్ రాసుకొచ్చారు.2014లో షమీతో హసీన్‌కి వివాహం జరగగా.. వాళ్లకి ఓ పాప జన్మించింది. ఆ తర్వాత వీరిద్దరి మధ్య విభేధాలు వచ్చి విడిగా ఉంటున్నారు. 2018లో హసీన్ షమీపై ఆరోపణలు చేసింది. ఈ క్రమంలో తాజాగా హసీన్, ఆమె కుమార్తె సంరక్షణ కోసం రూ.4 లక్షలు భరణంగా ఇవ్వాలని.. షమీని కోల్‌కతా హైకోర్టు ఆదేశించింది.




# నాయర్ ఔట్.. హాఫ్ సెంచరీకి చేరువైన రాహుల్



బర్మింగ్‌హమ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో నాలుగోరోజు ఇంగ్లండ్ పేసర్ బ్రాండన్ కార్సే తొలి సెషన్‌లోనే బ్రేకిచ్చాడు. బంతి స్వింగ్ కావడంతో ప్రమాదకరంగా బౌలింగ్ చేసిన అతడు క్రీజులో కుదురుకున్న కరుణ్ నాయర్(26)ను ఔట్ చేసి జట్టులో జోష్ నింపాడు. వరుసగా రెండు ఫోర్లు బాదిన కరుణ్.. చివరి బంతిని స్ట్రెయిట్ డ్రైవ్ ఆడాలనుకున్నాడు. కానీ, అది ఎడ్జ్ తీసుకొని వికెట్ కీపర్ జేమీ స్మిత్ ఒడిసిపట్టుకున్నాడు. దాంతో 96 వద్ద టీమిండియా రెండో వికెట్ పడింది. ప్రస్తుతం కేఎల్ రాహుల్ (41)కు జతగా కెప్టెన్ శుభ్‌మన్ గిల్(1) క్రీజులో ఉన్నాడు. ఇప్పటికైతే టీమిండియా 278 పరుగుల ఆధిక్యంలో ఉంది.తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్‌ను 407కే ఆలౌట్ చేసి.. రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన టీమిండియా మ్యాచ్‌పై పట్టుబిగిస్తోంది. మూడోరోజు ఓపెనర్ యశస్వీ జైస్వాల్(26) బౌండరీలతో చెలరేగగా.. కేఎల్ రాహుల్ (41) తన క్లాస్ ఇన్నింగ్స్‌తో ఇంగ్లండ్ బౌలర్లకు పరీక్ష పెట్టాడు.యశస్వీ ఔటయ్యాక వచ్చిన కరుణ్ నాయర్ క్రీజులో నిలవగా.. భారత్ వికెట్ నష్టానికి 64 పరుగులు చేసింది. అయితే.. నాలుగో రోజు తొలి సెషన్‌లో ఇంగ్లండ్ బౌలర్లు కొత్త బంతితో నాయర్, రాహుల్‌ను ఇబ్బంది పెట్టారు. ముఖ్యంగా కార్సే ఫుల్ బంతులతో నాయర్‌కు సవాల్ విసిరాడు. చివరకు అతడి బౌలింగ్‌లోనే అతడు వెనుదిరిగాడు.

# స్టన్నింగ్ క్యాచ్ పట్టిన ప్యాట్ కమ్మిన్స్..



సెయింట్ జార్జ్: ఆస్ట్రేలియా, వెస్టిండీస్ మధ్య జరుగుతున్న రెండో టెస్టులో ప్యాట్ కమ్మిన్స్ అద్భుతమైన క్యాచ్ అందుకున్నాడు. రెండో రోజు విండీస్ బ్యాటర్ కేసీ కార్టీని కాటన్ బోల్డ్ చేశాడు. విండీస్ తన ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 253 రన్స్‌కు ఆలౌట్ అయ్యింది. వెస్టిండీస్ తన ఇన్నింగ్స్ 9వ ఓవర్‌లో కార్టీ వికెట్‌ను కోల్పోయింది. కమ్మిన్స్ బౌలింగ్‌లో కేసీ కార్టీ డిఫెన్స్ షాట్ ఆడాడు. అయితే ఆ ఇన్‌సైడ్ ఎడ్జ్ తీసుకుని .. ప్యాడ్స్‌కు తగిలింది. ఆ తర్వాత చాలా ఎత్తుకు ఎగిరింది. ఈ సమయంలోనే కమ్మిన్స్ .. బౌలింగ్ రనప్‌తోనే ముందుకు దూసుకెళ్లాడు. అద్భుతమైన రీతిలో ముందుకు దూకుతూ.. ఆ క్యాచ్‌ను ఒకే చేయితో పట్టేశాడు. ఆ క్యాచ్ చూసి అందరూ స్టన్ అయ్యారు. ఫీల్డ్ అంపైర్లు నిర్ణయాన్ని టీవీ అంపైర్‌కు వదిలేశారు. కొంత సమయం తీసుకున్న టీవీ అంపైర్ ఆ తర్వాత కార్టీ ఔటైనట్లు డిక్లేర్ చేశాడు.ఆస్ట్రేలియా తన ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 286 రన్స్‌కు ఆలౌటైంది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్ ప్రారంభించింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి రెండు వికెట్లు కోల్పోయి 12 రన్స్ చేసింది. విండీస్ తన ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 253 రన్స్‌కు ఆలౌట్ అయ్యింది. బ్రాండన్ కింగ్ అత్యధికంగా 75 రన్స్ చేశాడు.

# 148 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో ప్రసిద్ధ్ అత్యంత చెత్త రికార్డు

ఇంగ్లండ్‌తో జరుతున్న రెండో టెస్ట్‌లో భారత్ ఆధిక్యంలో ఉన్నప్పటికీ.. ఒక విషయంలో మాత్రం తీవ్ర నిరాశకు గురైంది. అది ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగే. తొలి టెస్ట్ మ్యాచ్‌లో ఫర్వాలేదు అనిపించిన ప్రసిద్ధ్ రెండో టెస్ట్‌లో మాత్రం ధారాలంగా పరుగులు సమర్పించుకున్నాడు. 17 ఓవర్లలో 5.50 ఎకానామీతో 72 పరుగులు ఇచ్చాడు. ముఖ్యంగా ఇంగ్లండ్ బ్యాటర్.. జేమీ స్మిత్ ప్రసిద్ధ్ బౌలింగ్‌లో చితక్కొట్టాడు. 32వ ఓవర్ వేసిన ప్రశిద్ధ్ 4, 6, 4, 4, 4 స్మిత్ బాదాడు. ఒక బంతికి ఎక్స్‌ట్రా పరుగు వచ్చింది.దీంతో ప్రసిద్ధ్ ఓ చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. 148 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో 500 లేదా అంతకంటే ఎక్కువ బంతులు వేసి అత్యధిక ఎకానామీ రేట్ నమోదు చేసిన బౌలర్‌గా ప్రసిద్ధ్ నిలిచాడు. ఈ రికార్డు మరో ఫాస్ట్ బౌలర్ వరుణ్ అరోన్ (4.77) పేరిట ఉండేది. మరోవైపు 2000 సంవత్సరం తర్వాత ఒకే సంవత్సరంలో అత్యధిక పరుగులు ఇచ్చాన భారత బౌలర్ల లిస్ట్‌లో ప్రసిద్ధ్ నాలుగో స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో హర్భజన్ సింగ్(27), మునాఫ్ పటేల్(25), కర్ణ్ శర్మ (24) ఉన్నారు.



# సినిమాల్లోకి సురేశ్ రైనా.. మరి అందులోనూ హిట్ అవుతాడా.?



టీం ఇండియా మాజీ ఆటగాడు సురేశ్ రైనా తన ఆటతో ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నాడు. రిటైర్‌మెంట్ తర్వాత కామెంటేటర్‌గా, క్రికెట్ విశ్లేషకుడిగా పని చేస్తున్నాడు. అయితే ఇప్పుడు రైనా తన కెరీర్‌లో మరో ముందుడు వేసేందుకు రెడీ అయ్యాడు. క్రికెట్ నేపథ్యంలో రానున్న తమిళ చిత్రంతో అతను అరంగేట్రం చేయనున్నాడు. ఈ సినిమాని డ్రీమ్ నైట్ స్టోరీస్ నిర్మాణ సంస్థ కింద శ్రవణ కుమార్ నిర్మిస్తున్నారు. లోగాన్ ఈ సినిమాకు దర్శకుడు. చెన్నైలో జరిగిన ఈవెంట్‌లో రైనా మూవీ ఎంట్రీని ప్రకటించారు.ఐపిఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడే రైనాను అక్కడి అభిమానులు 'చిన్న తలా' అని పిలుస్తారు. అతనికి తమిళనాడుతో ప్రత్యేకమైన అనుబంధం ఉంది. కాగా, చెన్నైలో జరిగిన కార్యక్రమంలో యువ క్రికెటర్ శివమ్ దూబే నిర్మాణ సంస్థ, లోగోని ఆవిష్కరించాడు. విదేశీ పర్యటనలో ఉన్న రైనా వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాడు. ఇప్పటికే పలువురు క్రికెటర్లు సినిమాల్లో నటించారు. విక్రమ్ నటించిన కోబ్రా చిత్రంలో ఇర్ఫాన్ పఠాన్ కీలక పాత్రలో నటించాడు. డబుల్ ఎక్సెల్ అనే సినిమాలో శిఖర్ ధవన్ అతిథి పాత్రలో కనిపించాడు. శ్రీశాంత్ కూడా సినిమాల్లో నటించిన విషయం తెలిసిందే.

# యువతలో విపరీతమైన చెమటతో ఈ రోగాలకు లింక్.. జాగ్రత్త!



అధిక చెమట... దీనిని హైపర్ హైడ్రోసిస్ అంటారు. ప్రస్తుతం భారతీయ యువతను ఎక్కువగా ఈ సమస్య ప్రభావితం చేస్తుంది. అయితే ఇది రెండు రకాలుగా ఉంటుందని ఒకటి జన్యుపరంగా తల్లిదండ్రుల నుండి వచ్చే ప్రాథమిక హైపర్ హైడ్రోసిస్ అయితే రెండవది వైద్య పరిస్థితుల కారణంగాను, మందుల కారణంగానూ కలుగుతున్న హైపర్ హైడ్రోసిస్ అని చెబుతున్నారు. అయితే అధికచెమట ఇది సాధారణమైన సమస్యగా కనిపించినప్పటికీ అనేక అనారోగ్య పరిస్థితులతో ముడిపడి ఉంటుంది. అధిక చెమటకు అనారోగ్యాలకు లింక్ అధికంగా చెమట పోయడానికి, మన శరీరంలో ఇతర అనారోగ్య సమస్యలకు ఒక లింకు ఉంటుంది. ముఖ్యంగా మధుమేహం ఉన్న వారిలో అధికంగా చెమట పట్టడం సర్వసాధారణంగా కనిపిస్తుంది. డయాబెటిస్ ఉన్నవారిలో రాత్రిపూట చెమట పోస్తుంది. ఇక హైపర్ టెన్షన్ తో బాధపడుతున్న వారిలోనూ అధిక చెమట సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. ఆందోళన మరియు ఒత్తిడితో కూడుకున్న జీవితం గడిపేవారిలోనూ అధిక చెమట సమస్య కనిపిస్తుంది. ఈ కారణాలతోనూ అధిక చెమట కొన్ని రకాల గుండె సంబంధిత సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారు కూడా అధిక చెమట సమస్యను ఎదుర్కొంటారు. హార్మోనల్ ఇన్ బాలన్స్ తో బాధపడేవారు అధిక చెమట సమస్యను ఎదుర్కొంటారు. థైరాయిడ్ గ్రంధి ఎక్కువ హార్మోన్లను విడుదల చేసినప్పుడు కూడా అధిక చెమటకు దారితీస్తుంది. ఇక కొన్ని రకాలైన మందుల దుష్ప్రభావాలు అధిక చెమటకు కారణమవుతాయి. నొప్పి నివారణ మందులు వాడుతున్నప్పుడు అవి అధిక చెమటకు కారణంగా మారుతాయి5 అధిక చెమటతో పాటు ఈ లక్షణాలు ఉంటే జాగ్రత్త అంతేకాదు మన శరీరంలో కొన్ని రకాల క్యాన్సర్ల కారణంగా కూడా రాత్రి వేళల్లో చెమటలు పట్టే అవకాశం ఉంటుంది. కనుక అధిక చెమట విషయాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. అధిక చెమటతో పాటు ఇతర లక్షణాలు కూడా కనిపిస్తున్నప్పుడు అసలే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి. తగిన వైద్య చికిత్సలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. యువత .. బీ కేర్ ఫుల్ సాధారణంగా విపరీతమైన చెమట అనేది అనారోగ్య కారణాలతోనో, వ్యాధి వలననో సంభవించకపోయినప్పటికీ, కొన్ని సందర్భాల్లో వ్యాధి పరమైన కారణాలు ఉంటాయి కాబట్టి ఈ సమస్య విషయంలో జాగ్రత్తగా ఉండడం అవసరం. ముఖ్యంగా యువత ఈ సమస్యను నిర్లక్ష్యం చేయకుండా ఇందుకు గల కారణాలు తెలుసుకుని జాగ్రత్త పడాలి.

# పొద్దున్నే లేవగానే మీ పిల్లలు సోషల్ మీడియాలో మునిగిపోతున్నారా? అయితే హెచ్చరిక!

భారతీయ యువతలో ఆరోగ్యకరమైన దినచర్య పోయింది. ప్రస్తుతం అనారోగ్యకరమైన దినచర్య కొనసాగుతుంది. ఉదయం నిద్ర లేవడం తోనే ఫోన్ పట్టుకోవడం, సోషల్ మీడియాలో మునిగిపోవడం, ట్విట్టర్ పోస్టులు, తినిబబిజీణతీజీఏ పోస్టులు, రీల్స్ చూడడం, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ లను ఫాలో అవడం ఇలాంటి అనారోగ్యకరమైన అలవాట్లు నేటి యువత జీవితం పైన తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ఉదయాన్నే సోషల్ మీడియా.. రోగ గ్రస్తమవుతున్న యువత ఫలితంగా ప్రతిరోజు ఉదయం చేయవలసిన పనులేవీ యువత చేస్తున్న పరిస్థితి కనిపించడం లేదు. కాసేపు శారీరక వ్యాయామం కానీ, సమయానికి అల్పాహారం గాని చేస్తున్న పరిస్థితి లేదు. ఏ సమయానికి నిద్ర పోతున్నారు? ఏ సమయానికి నిద్ర లేస్తున్నారు? అనేది కూడా తెలుస్తున్న పరిస్థితి లేదు. అడ్డదిడ్డమైన జీవనశైలి కారణంగా యువత చిన్న వయసులోనే అనారోగ్యం బారిన పడుతోంది. యువతను మార్చటంలో తల్లిదండ్రులది, అధ్యాపకులది కీలకపాత్ర యువతలో అనారోగ్యానికి ప్రధాన కారణం ప్రస్తుతం పెరిగిపోయిన సోషల్ మీడియా పిచ్చి అని కూడా చెప్పవచ్చు. అయితే సోషల్ మీడియాని ఎక్కువగా వినియోగించే యువతను ఆ అలవాటు నుంచి నిదానంగా మార్చాలి. అందులో మంచి వాటిని ఎంపిక చేసుకోవడంలో, ఆరోగ్యానికి దోహదం చేసే కంటెంట్ ను చూడడానికి, వాటిని అనుసరించడానికి ప్రేరేపించడం లో తల్లిదండ్రులు, కళాశాలలోని అధ్యాపకులు వారికి సహకరించాల్సిన అవసరం ఉంది. సోషల్ మీడియాలోనూ అలవాటు చెయ్యాల్సిన కంటెంట్ ఇదే సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ లు ప్రతిరోజు తమ రోజువారి అలవాట్లను పంచుకుంటారు. వీటిని మిలియన్ల మంది అనుసరిస్తూ ఉంటారు. ప్రధానంగా యువత వీరిని అనుసరిస్తారు. అయితే యువత అనుసరించేవారు ముఖ్యంగా వారికి ఒక నియమిత జీవనశైలిని అలవాటు చేసే కంటెంట్ ను అందించే సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్స ర్స్ అయితే బాగుంటుంది. అటువంటి వాటిని చూడడానికి తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే పిల్లలలో ఆరోగ్యం పైన శ్రద్ధ పెరుగుతుంది.సోషల్ మీడియాకు అడిక్ట్ అయితే దీర్ఘకాల దుష్ప్రభావాలు అలా కాకుండా వాళ్ళు ఏం చూసినా పట్టదు అన్నట్టు వ్యవహరిస్తే చివరికి యువత అనారోగ్యం బారిన పడాల్సి వస్తుంది. ఇది వీరి ఆరోగ్యం పైన దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపిస్తుంది ఉదయాన్నే సోషల్ మీడియా చూడటం వల్ల వీరిపైన విపరీతమైన ఒత్తిడి, ఆందోళన పెరుగుతుంది . నిద్ర లేచిన వెంటనే సోషల్ మీడియా ఉపయోగించటం వల్ల వీరికి నిద్ర భంగం కూడా కలుగుతుంది. ంశ్రీబనీయువత సోషల్ మీడియా అలవాటుపై జాగ్రత్త సోషల్ మీడియాలో ఎక్కువ సమయం గడపటం వలన బయట ప్రత్యక్ష సంభాషణలు తగ్గిపోయి సంబంధాలు దెబ్బతింటాయి. ఇక సోషల్ మీడియాలో ఎక్కువ సమయం గడిపితే రోజంతా మనం చేయాల్సిన పనుల పైన దృష్టి కూడా తక్కువ అవుతుంది. కనుక యువతను ఈ అలవాటును మాన్పించడానికి, వారిని మార్చడానికి పేరెంట్స్ తగిన విధంగా కృషి చేయాల్సిన అవసరం ఉంది.




# వర్షాకాలంలో రోజుకో పండు.. రోగాలు రాకుండా హాయిగా ఉండు!



యాపిల్స్.. వర్షాకాలంలో ఎక్కువగా వచ్చే యాపిల్స్ మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి. ఈ సీజన్లో యాపిల్ పండ్లు తినడం చాలా మంచిది. ఇది వర్షాకాలంలో వచ్చే వివిధ ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని రక్షిస్తుంది. మన జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. మన ఇమ్యూనిటీని పెంచడానికి కీలక భూమిక పోషిస్తుంది. యాపిల్స్ లో పోషకాలు యాపిల్స్ లో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా యాపిల్స్ లో విటమిన్ సి తో పాటు యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఫైబర్, పొటాషియం కూడా యాపిల్స్ లో ఉంటాయి. మన శరీరానికి కావలసిన ఎన్నో పోషకాలను అందించే యాపిల్స్ మన రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తాయి. ఇవి మన ఇమ్యూనిటీని మెరుగు పరచడంతో పాటు మన ఆరోగ్యాన్ని కూడా ప్రోత్సహిస్తాయి. యాపిల్స్ తో రోగాలతో ఫైట్ చేసే శక్తి యాపిల్స్ లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్ తో పోరాటానికి సహాయం చేస్తాయి. నొప్పులను, వాపులను తగ్గిస్తాయి. యాపిల్స్ ను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మన శరీరం వివిధ రోగాలను సమర్థవంతంగా ఎదుర్కొనే శక్తిని కలిగి ఉంటుంది. యాపిల్స్ లో అధికంగా నీటి కంటెంట్ ఉంటుంది. ఇది హైడ్రేషన్ స్థాయిలను నిర్వహించడంలో సహాయపడుతుంది. వర్షాకాలంలో ఆరోగ్య ప్రయోజనాల కోసం యాపిల్స్ యాపిల్స్ లో సహజ చక్కెరలు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెరస్థాయిలు పెంచకుండా శక్తిని అందించడానికి దోహదం చేస్తాయి. రోజుకు ఒక యాపిల్ తింటే డాక్టర్ దగ్గరికి వెళ్లే అవసరం ఉండదని చెబుతారు.ముఖ్యంగా ఈ వర్షాకాలంలో యాపిల్ ను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. యాపిల్ తినడం వల్ల మధుమేహం నియంత్రణ అవడం మాత్రమే కాకుండా గుండెజబ్బులు, క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. అయితే హెచ్చరిక సీజన్ ఏదైనా ఆహారంలో యాపిల్ ఉంటే బెస్ట్ యాపిల్స్ తో జీర్ణక్రియ మెరుగుపడుతుంది. యాపిల్ బరువు నియంత్రణకు కూడా ఎంతగానో దోహదం చేస్తుంది. మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కూడా యాపిల్ ఉపయోగపడుతుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి దోహదం చేస్తుంది .ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూర్చే యాపిల్ ను ఆహారంలో భాగంగా చేసుకుంటే సీజన్ ఏదైనా సరే ఆరోగ్యంగా ఉండవచ్చు.

# అధిక కొలెస్ట్రాల్? సైలెంట్ కిల్లర్, లక్షణాలు – ఈ ఆహారం ఎంతో ప్రయోజనం..!!





అధిక కొలెస్ట్రాల్. ఇప్పుడు చాలా మంది ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య. ఎన్నో ప్రాణాంతక రుగ్మతలకు కారణం. శరీరంలో అధిక కొలెస్ట్రాల్ పెరుగుతున్నప్పటికీ అంత తొందరగా మనకు అర్థం కాదు. దీనిని సరైన సమయంలో గుర్తించకపోతే గుండె తో పాటుగా అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. శరీరంలో కనిపించే లక్షణాలే అధిక కొలెస్ట్రాల్ కు సూచికలు. అయితే, ఈ సమస్య పరిష్కారం మన చేతులలోనే ఉంది. మనం తీసుకునే ఆహారం.. జీవనశైలిలో మార్పులతో ఈ సమస్యను నియంత్రణలో ఉంచుకొనే అవకాశం ఉంది. రక్తంలో కొలెస్ట్రాల్ అనే మైనపు లాంటి పదార్థం. శరీరానికి కొలెస్ట్రాల్ చాలా అవసరం. కణాలను నిర్మించడానికి, విటమిన్ డి, హార్మోన్లను తయారు చేయడానికి ఇది కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అయితే, ఇది ఎక్కువగా ఉంటే ఆరోగ్యానికి హానికరం. అధిక స్థాయిలో చెడు కొలెస్ట్రాల్ ఉండటం వల్ల ధమనులలో ప్లాక్ ఏర్పడి గుండె జబ్బులకు, స్ట్రోక్?కు కారణంగా ఉంటుంది. అధిక కొలెస్ట్రాల్ ఉంటే సహజంగా ఛాతీ నొప్పి, కాళ్లలో నొప్పి లేదా తిమ్మిరి, చర్మ మార్పులు, తలతిరగటం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసట, వాపు, గుండె స్పందనలో మార్పు, దవడలో నొప్పి,మెడ వెనుక భాగంలో నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. టైప్ 2 డయా బెటిస్, ఒబెసిటీ వంటి కొన్ని ఆరోగ్య పరిస్థితులు అధిక కొలెస్ట్రాల్ ప్రమాదాన్ని పెంచుతాయి. తగినంత శారీరక శ్రమ లేకపోవడం, అధిక మద్యం సేవించడం వంటి కారకాలు కూడా అధిక కొలెస్ట్రాల్ ప్రమాదాన్ని పెంచుతాయని తెలిపారు. అయితే, దీనిని నియంత్రణలో ఉంచటానికి ఆరోగ్యకరమైన ఆహారం అవసరం. వాల్నట్స్ ను ప్రతిరోజూ అల్పాహారంగా తినడం వల్ల శరీరంలో అధిక కొలెస్ట్రాల్ తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. బాదం, వేరుశనగ వంటివి క్రమం తప్పకుండా తినడం వల్ల మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. రోజుకు 2 ఔన్సుల గింజలు తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్?5 శాతం వరకు తగ్గించుకోవచ్చు. అవిస గింజల్లో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. ఉదయం నడక లేదా వ్యాయామం రక్తంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇలా ఆహారం.. జీవన శైలిలో మార్పులతో అధిక కొలెస్ట్రాల్ ను నియంత్రించ వచ్చని పరిశోధనలు స్పష్టం

# గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సంరక్షణలో ఏఐ

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ముఖ్యంగా మన వైద్య ఆరోగ్య రంగంలో కీలక భూమిక పోషిస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో అరుదైన వ్యాధులను గుర్తించడంలోనూ, చికిత్సలోనూ సహాయం చేస్తుంది. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో వైద్యులు అరుదైన వ్యాధులను నిర్ధారించడానికి ఆధునిక ఏఐ సాధనాలను ఉపయోగిస్తున్నారు. రోగి డేటాను విశ్లేషించడం ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డాక్టర్లకు ఖచ్చితమైన నిర్ధారణలు చేయడంలో సహాయం చేసే అంతర్దృష్టి లను అందిస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవల్లో ఏఐ ఏఐ ఆధారిత సాధనాలు రోగ నిర్ధారణలో ఖచ్చితత్వాన్ని పెంచుతాయి. గ్రామీణ ప్రాంతాలలో వైద్య నిపుణుల కొరత ఉన్నచోట ఏఐ వైద్యులకు సహాయకారిగా ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ సాంకేతికత ద్వారా వైద్య సేవలు మెరుగుపరచడంతో పాటు, ఖర్చులను తగ్గించుకోవడం, సమర్థవంతమైన ఆరోగ్య సంరక్షణను అందించడానికి దోహదం చేస్తుంది. ఏఐ ఆధారిత టెలీ మెడిసిన్ మరియు రిమోట్ మానిటరింగ్ వ్యవస్థ ఆర్టిఫిషియల్ఇంటిలిజెన్స్ ఆధారిత టెలీ మెడిసిన్ మరియు రిమోట్ మానిటరింగ్ వ్యవస్థ రోగులకు వైద్య సలహాలను అందిస్తుంది . రోగుల ఆరోగ్య డేటాను విశ్లేషించి సమస్యను ముందుగానే గుర్తిస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య కార్యకర్తలకు ఏఐ ఆధారిత శిక్షణ సాధనాలు వైద్య విజ్ఞానాన్ని అందిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో వ్యాధుల వ్యాప్తిని అంచనా వేయడంలో ఏఐ సాంకేతికత ఎంతగానో దోహదం చేస్తుంది. ఇది వ్యాధులపైన అవగాహనను పెంచుతుంది. ఖనీలివతీవట ఃఎ స్థానిక



భాషలోనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత అనువాద సాధనాలు అంతేకాదు నివారణకు తీసుకోవలసిన చర్యలపైన కూడా దిశా నిర్దేశం చేస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో స్థానిక భాషలోనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత అనువాద సాధనాలు రోగుల వైద్య సమాచారాన్ని వారి ఆరోగ్య పరిస్థితిని అర్థం చేసుకోవడానికి సహాయపడుతున్నాయి. రోగులకు ప్రాథమిక వైద్య సలహాలు అందించి సరైన నిర్ణయం తీసుకోవడానికి దోహదం చేస్తున్నాయి. క్షయ వ్యాధిని గుర్తించడానికి ఏఐ ఆధారిత సాధనాలు, చాట్ బాట్ లు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో క్యూఎక్స్ఆర్ అంటే ఏఐ సాధనాలు క్షయ వ్యాధిని గుర్తించడానికి ఛాతీ ఎక్సరేలను విశ్లేషించటానికి కీలకంగా పనిచేస్తున్నాయి. ఇవి గ్రామీణ ఆసుపత్రులలో విస్తృతంగా ఉపయోగించబడుతున్నాయి. కొన్ని ఏ ఐ చాట్ బాట్లు రోగులకు కావలసిన ప్రాథమిక వైద్య సలహాలను అందిస్తున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రజల ఆరోగ్య సంరక్షణ సమర్ధవంతంగా సులభంగా అందరికీ అందుబాటులో ఉండేలా చేయడానికి గణనీయమైన కీలకమైన పాత్రను పోషిస్తుంది.




# 'టికెట్ కొట్టు - ఐఫోన్ పట్టు' అంటూ "వర్జిన్ బాయ్స్" ట్రైలర్ లాంచ్

## - జూలై 11న థియేటర్లలో విడుదల






రాజా దారపునేని నిర్మాతగా రాజ్ గురు బ్యానర్ పై దయానంద్ గడ్డం రచనా దర్శకత్వంలో జులై 11వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం వర్జిన్ బాయ్స్. ఈ చిత్రంలో మిత్ర శర్మ, గీతానంద్, శ్రీహాన్, జెన్నీఫర్ ఇమాన్యుల్, రోనిత్, అన్షుల ముఖ్య పాత్రలు పోషించనున్నారు. స్మరణ్ సాయి సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రానికి వెంకట్ ప్రసాద్ సినిమాటోగ్రాఫర్ గా పని చేయగా జేడీ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. బబ్లు, కౌశల్ మంద, ఆర్జె సూర్య, సుజిత్ కుమార్, కేదార్ శంకర్, ఆర్జె శరన్, శీతల్ తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషించారు. ఈరోజు మీడియా సమక్షంలో హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్ లో అంగరంగ వైభవంగా వర్జిన్ బాయ్స్ చిత్ర ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. అలాగే ఈ సినిమా టికెట్ కొన్న 11 మందికి ఐఫోన్లు గిఫ్ట్ గా ఇస్తామని ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో చిత్ర బృందం తెలిపింది. మనీ రైన్ ఇన్ థియేటర్స్ అనే కాన్సెప్ట్ తో కొన్ని థియేటర్లలో డబ్బు మీపై వర్షంలో కురిసి ఆ డబ్బు ప్రేక్షకులు సొంతం చేసుకోవచ్చు అంటూ తెలిపారు. ఈ సందర్భంగా నటుడు రోనిత్ మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. నేను దర్శకుడు దయ కాలేజ్ ఫ్రెండ్స్. అప్పటినుండే ఇద్దరం సినిమాలు చేయాలని అనుకునే వాళ్ళం. చూస్తే పది సంవత్సరాల తర్వాత ఒక సినిమా స్టేజిపై ఉన్నాము. నాకు ఈ అవకాశం ఇచ్చిన చిత్ర బృందం అంతటికి నా ధన్యవాదాలు. అందరూ మా సినిమాను సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. చిన్న సినిమాలకు ఊపిరి పోసే సినిమాగా వర్జిన్ బాయ్స్ నిలుస్తుందని అనుకుంటున్నాను. జులై 11వ తేదీన అందరూ సినిమాను చూసి మమ్మల్ని ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను" అన్నారు. నటుడు శ్రీహాన్ మాట్లాడుతూ... "వర్జిన్ బాయ్స్ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కు వచ్చిన అందరికీ నమస్కారం. నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శకునికి ధన్యవాదాలు. నన్ను నమ్మి నాపై ఎంతో ఖర్చు పెట్టి నన్ను ఎంకరేజ్ చేసిన నిర్మాతకు నా ప్రత్యేక ధన్యవాదాలు. యువతను మెప్పించే చిత్రం వర్జిన్ బాయ్స్. అలాగే మత్తు పదార్థాలకు ఎవరు బానిసలు కాకండి. ఎవరైనా అటువంటి చర్యలు చేస్తే ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి సహకరించాలని, బాధ్యతగా వ్యవహరించాలని కోరుకుంటున్నాను" అన్నారు. నిర్మాత రాజా దారపునేని మాట్లాడుతూ... "వర్కింగ్ బాయ్స్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కు వచ్చిన మీడియా వారికి, అతిథులకు ధన్యవాదాలు. ఈ చిత్రానికి వర్తిన్ బాయ్స్ అనే టైటిల్ ఖచ్చితంగా సూట్ అయ్యే టైటిల్. ఇప్పటికే విడుదలైన టీజర్, ఒక పాట ఎంతో వైరల్ అయ్యాయి. ఈ సినిమాలో పెద్దవారు ఎవరూ లేరు. అయినా ఈ సినిమాకు సపోర్ట్ చేసినందుకు అందరికీ థాంక్స్. ఎన్నో సర్ప్రైజ్ లతో ఈ సినిమాతో జులై 11వ తేదీన ప్రేక్షకుల ముందుకు వస్తున్నాము" అన్నారు. దర్శకుడు దయానంద మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి వచ్చిన వారందరికీ నా థ్యాంక్స్. మేము కాలేజీ రోజుల్లో ఉ ఒడగా చేసిన కొన్ని సంఘటనలను ఆధారంగా చేసుకుని ఈ సినిమా మొదలు పెట్టడం జరిగింది. ఇటువంటి సినిమాలు చాలా అరుదుగా వస్తాయి. అందరికీ కనెక్ట్ అవుతాయి. చిత్రానికి చాలా మంచి బృందం నాకు లభించినందుకు సంతోషంగా ఉంది. స్మరణ్ సాయి సంగీతం ఈ చిత్రానికి బోనస్ గా నిలుస్తుంది. మా అన్నయ్య గీతానంద్ తో నాకు ఇది రెండవ చిత్రం. అలాగే గీతానంద్, మిత్ర శర్మ మధ్య సీన్లు అద్భుతంగా వచ్చింది. జూలై 11వ తేదీన ప్రేక్షకులంతా చూడవలసిన సినిమా వర్జిన్ బాయ్స్" అన్నారు. నటుడు గీతానంద్ మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. ప్రస్తుతం ఉన్న బిజీ జీవితంలో ఒక మంచి ఎంటర్టైన్మెంట్ ఇచ్చే సినిమాలను ఇష్టపడుతున్నాను. ఈ సినిమా ప్రేక్షకులని మరో కొత్త ప్రపంచంలోకి తీసుకువెళ్తుంది. ఇప్పటికే నా తమ్ముడితో కలిసి షార్ట్ ఫిలిమ్స్, వెబ్ సిరీస్, ఒక సినిమా చేశాను. ఎంతో మంచి క్యాస్ట్ అండ్ క్రూ ఈ చిత్రానికి పనిచేశారు. ఎంతో కష్టపడి ఎంజాయ్ చేస్తూ ఈ సినిమాని పూర్తి చేసాము. శ్రీహన్ వల్ల సినిమా అద్భుతంగా వచ్చింది. ఈ సినిమాకు తర్వాత అందరికీ మంచి అవకాశాలు వస్తాయి. మిత్ర శర్మ ఈ సినిమాలో అద్భుతంగా పెర్ఫాం చేశారు. తన రోల్ సాధారణమైనది కాదు. అటువంటి రోల్ చేయాలంటే ఎంతో మెచ్యూరిటీ ఉండాలి. ఈ సినిమా యూత్ కు బయోపిక్ లాంటిది. నిజమైన సంతోషం మందు, మత్తు పదార్థాలలో ఉండదు. మనం ఏదైనా సాధించినప్పుడు వస్తుంది. ఈ సినిమా చూశాక ఎంత సంతృప్తితో బయటకు వెళ్తారు. జూలై 11వ తేదీన ఈ సినిమా తప్పకుండా థియేటర్లో చూడండి" అన్నారు. నటి మిత్ర శర్మ మాట్లాడుతూ... "అందరికి నమస్కారం. ముందుగా ఈ సినిమాలో నా క్యారెక్టర్ కొంచెం కొత్తగా అనిపించింది. అలాగే ఎంతో మందితో కలిసి నాకు నటించే అవకాశం ఈ సినిమాతో రావడం సంతోషంగా అనిపించింది. ముందుగా నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చినందుకు దయానంద్ కు థాంక్స్. ఏదైనా సాధించాలి అనే సంకల్పంతో ముందుకు వచ్చాడు. తన కష్టం వల్లే మేము ఈరోజు ఈ స్టేజి మీద ఉన్నాము. రోనిత్ ఎంతో మంచి పర్ఫార్మెన్స్ చేశారు. చిత్రంలో ఇతని క్యారెక్టర్ బాగా అనిపిస్తుంది. మనం కలిసి మరో చిత్రానికి పనిచేయాలని కోరుకుంటున్నాను. శ్రీహాన్ చేసిన క్యారెక్టర్ లేకపోతే సినిమాలో కిక్ ఉండదు. సినిమా చూసిన తర్వాత శ్రీహాన్ చేసిన క్యారెక్టర్ చూసి అందరూ ఆశ్చర్యపోతారు. అంత అద్భుతంగా నటించాడు. అతనితో కలిసి నటించడం ఎంతో సంతోషకరంగా అనిపించింది. అలాగే గీతానంద్ తో కలిసిన నటించడం బాగా ఎంజాయ్ చేశాను. చాలా సైలెంట్ గా ఉండే వ్యక్తి, బాగా సపోర్ట్ చేస్తారు. నేను మీ అందరిని జీవితాంతం గుర్తు పెట్టుకుంటాను. మా నిర్మాత రాజా గారు ఎంతో సహనం గలవారు. మమ్మల్ని ఎంతో ఎంకరేజ్ చేశారు. మేము చేసిన కొన్ని మంచి పనులను చూసి ఆయన గొప్పగా చెప్పుకుని మురిసిపోతూ ఉంటారు. నిస్వార్థమైన వ్యక్తి. అలాగే ఈ చిత్రంలో నటించిన ఇతర నటీనటులకు, టెక్నీషియన్లకు నా ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమానికి వచ్చి ఇంత ఘనవిజయం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మరోసారి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను" అంటూ ముగించారు. ఆర్టిస్టులు : గీతానంద్, మిత్రా శర్మ, శ్రీహన్, రోనీత్, జెన్నీఫర్, అన్షుల, సుజిత్ కుమార్, బబ్లు, అభిలాష్డైరెక్టర్: దయానంద్ప్రొడ్యూసర్ : రాజా దరపునేనిబ్యానర్ : రాజ్ గురు ఫిలిమ్స్మ్యూజిక్ డైరెక్టర్: స్మరణ్ సాయిఎడిటర్ : మార్తాండ్ కె వెంకటేష్డీఓపి : వెంకట ప్రసాద్లిరిక్స్- పూర్ణ చారి సింగర్ - ఆదిత్య ఆర్ కెపిఆర్ఓ : మధు విఆర్డిజిటల్ - డిజిటల్ దుకాణం




# సుహాస్ 'ఓ భామ అయ్యో రామ'.. బ్యూటీఫుల్ ట్రైలర్ చూశారా?



విభిన్నమైన, వైవిధ్యమైన కథాంశాలను ఎంచుకోవడంలో పేరుగాంచిన యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో సుహాస్.. ఇప్పుడు కొత్త రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ ఓ భామ అయ్యో రామ మూవీతో ఇప్పుడు ప్రేక్షకుల ముందుకు రానున్నారు. మాలీవుడ్ మూవీ జో లో తన రోల్ తో క్రేజ్ సంపాదించుకున్న మాళవిక మనోజ్.. సుహాస్ సరసన నటిస్తున్నారు. ఓ భామ అయ్యో రామ మూవీతోనే టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలోకి వస్తున్నారు. రామ్ గోధల దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాను వీ ఆర్ట్స్ బ్యానర్ పై హరీష్ నల్ల నిర్మిస్తున్నారు. ప్రముఖ దర్శకులు మారుతి, హరీష్ శంకర్ అతిథి పాత్రలో కనిపించబోతున్నారు. స్పిరిట్ మీడియా బ్యానర్ పై రానా దగ్గుబాటి.. సినిమాను రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసిన మేకర్స్.. ప్రస్తుతం ప్రమోషన్స్ చేపడుతున్నారు. వరుసగా అప్డేట్స్ ఇస్తున్నారు. ఆడియన్స్ ను మంచి రెస్పాన్స్ అందుకుంటున్నారు. తాజాగా థియేట్రికల్ ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ట్రైలర్.. అందరినీ ఆకట్టుకుని సందడి చేస్తోంది. ట్రైలర్ బట్టి.. ఓ భామ అయ్యో రామ క్యూట్ అండ్ ఎంటర్టైనింగ్ లవ్ స్టోరీలా సినిమా ఉండనున్నట్లు అర్థమవుతుంది. ఎంటర్టైన్మెంట్ తోపాటు ఎమోషన్, హీరో, హీరోయిన్స్ ఎనర్జీ.. అలా ప్రజెంట్ జెనరేషన్ ఆడియన్స్ తోపాటు అన్ని వర్గాల సినిమాను అలరించనున్నట్లు ఓ భామ అయ్యో రామ రూపొందిస్తున్నారని తెలుస్తుంది. ముఖ్యంగా ట్రైలర్ లో ప్రతి ఫ్రేమ్ కలర్ ఫుల్ గా ఉందని చెప్పాలి. హీరోహీరోయిన్ల మధ్య సీన్స్ బాగున్నాయి. సుహాస్ ఎనర్జిటిక్ గా కనిపిస్తున్నారు. రామ్ గోధల సినిమా కోసం బాగా కష్ట పడినట్లు తెలుస్తోంది. ప్రొడక్షన్ వాల్యూస్ రిచ్ గా ఉన్నాయి. ఓవరాల్ గా ట్రైలర్.. మూవీపై అంచనాలు పెంచుతోంది. అయితే ట్రైలర్ రిలీజ్ తర్వాత నిర్మాత హరీష్ మాట్లాడారు. ట్రైలర్ విడుదలైన కొన్ని గంటలకే మంచి స్పందన వచ్చిందని, చాలామంది సినిమా విజయం సాధిస్తారని అంచనా వేస్తున్నారని తెలిపారు. రొమాంటిక్ ఎంటర్టైనర్ లోని ప్రతి సన్నివేశం ప్రేక్షకులను నిమగ్నం చేసేలా రూపొందించామని చెప్పారు. ంటలవతీబితిబవఎవనిబి ఇప్పటి వరకు విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కు అద్భుతమైన సానుకూల స్పందన వచ్చిందని దర్శకుడు రామ్ పేర్కొన్నారు. నిర్మాణంలో ఏ దశలోనూ నాణ్యత విషయంలో రాజీ పడలేదని నిర్మాతను ప్రశంసించారు. హరీష్ మద్దతు వల్లే తాము ఇంత నాణ్యమైన ఉత్పత్తిని నిర్మించగలిగామని తెలిపారు. మరి ఎలాంటి హిట్ సాధిస్తారో వేచి చూడాలి.

# వెంకీ సినిమాలో ఛాన్స్ కొట్టేసిన ఇస్మార్ట్ బ్యూటీ?



ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం మూవీతో బ్లాక్ బస్టర్ ను అందుకున్న వెంకటేష్ తన తర్వాతి సినిమాల విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సంక్రాంతి వస్తున్నాం సినిమాతో వచ్చిన సక్సెస్ ను కాపాడుకోవాలని ఏ కథ పడితే అది కాకుండా మంచి స్క్రిప్ట్ తో సినిమా చేయాలని చూస్తున్నారు విక్టరీ వెంకటేష్. వెంకీ తన తర్వాతి సినిమాను ఎవరితో చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకీ ఓ సినిమాను చేయబోతున్నట్టు ఇప్పటికే వార్తలొస్తున్న సంగతి తెలిసిందే. వీరి కాంబినేషన్ లో రానున్న సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటనైతే రాలేదు కానీ ఆల్రెడీ ఈ సినిమాకు సంబంధించిన వర్క్స్ వేగంగా జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే త్రివిక్రమ్ సినిమాకు కథను లాక్ చేసి ప్రీ ప్రొడక్షన్ వర్క్ కూడా పూర్తి చేశారని అంటున్నారు. ఈ సినిమాకు వెంకట రమణ కేరాఫ్ ఆనంద నిలయం అనే టైటిల్ ను అనుకుంటున్నారని కూడా వార్తలు వినిపిస్తున్నాయి. గతంలో వెంకీ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి సినిమాలకు త్రివిక్రమ్ రైటర్ గా పని చేయగా ఆ రెండు సినిమాలూ మంచి హిట్లుగా నిలిచాయి. కానీ త్రివిక్రమ్ డైరెక్టర్ గా మారాక మాత్రం వీరిద్దరూ కలిసి పని చేసింది లేదు. ఇన్నేళ్లకు వీరిద్దరి కాంబోలో సినిమా రానుండటంతో ఈ కాంబినేషన్ పై అందరికీ భారీ అంచనాలున్నాయి. అయితే ఈ సినిమాకు సంబంధించి ఓ క్రేజీ న్యూస్ ఫిల్మ్ న్యూస్ సర్కిల్స్ లో వినిపిస్తోంది. వెంకీ- త్రివిక్రమ్ కాంబినేషన్ లో రానున్న సినిమాలో ఇద్దరు హీరోయిన్లు నటించనుండగా, అందులో ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ ఒక హీరోయిన్ గా ఫిక్స్ అయినట్టు సమాచారం. త్వరలో సినిమాను మొదలుపెట్టి 2026 సమ్మర్ కు రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. వెంకీ కెరీర్లో 77వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఎప్పుడొచ్చినా ఆడియన్స్ అంచనాలకు తగ్గట్టే ఉంటుందని భావిస్తున్నారు. కాగా నిధి అగర్వాల్ ప్రస్తుతం హరి హర వీరమల్లు, ది రాజా సాబ్ సినిమాల్లో నటిస్తున్న సంగతి తెలిసిందే.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**